రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## జిల్లా స్థాయిలో క్రీడల్లో తూంకుంట విద్యార్థుల ప్రతిభ


విద్యార్థులను అభినందిస్తున్న ట్రెస్మా రాష్ట్ర ఉపాధ్యక్షులు గోనె హనుమంతరెడ్డి

**శామీర్‌పేట, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో ఉత్తమ ప్రతిభ చాటిన తూంకుంట విజ్ఞాన్‌భారతి హైస్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి సిఎం కప్ టోర్నమెంట్‌కు ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ట్రెస్మా రాష్ట్ర ఉపాధ్యక్షులు గోనె హనుమంతరెడ్డి, విజ్ఞాన్ భారతి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ కరస్పాండెంట్ బి.జంగారెడ్డి,ప్రిన్సిపల్ గోనె సంగీత, పిఇటి మహేశ్‌లు అభినందించారు.

బుధవారం శామీర్‌పేట మండలంలోని తూంకుంటలోని విజ్ఞన్‌భారతి హైస్కూల్‌లో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను వారు అభినందించారు. అండర్-14లాంగ్ టెన్నిస్‌లో పి.అంజలీనా, ఎ.రాజీవ మైత్రి, అండర్-16 వెయిట్ లిఫ్టింగ్‌లో బి.రుద్రఆదిత్య, అండర్-18 ఖోఖోలో వి.హేమలత, జి.నిహారికలు ఎంపికైనందును ఆ విద్యార్థులను వారు అభినందించి రాష్ట్ర స్థాయి సిఎం కప్ టోర్నమెంట్‌లో పాల్గొని విజయం సాధించాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు గోనె హనుమంతరెడ్డి ఆ విద్యార్థులకు సూచించారు.



## ముగిసిన బ్రహ్మోత్సవం

### కీసరగుట్టలో వైభవంగా పుష్పయాగం

**కీసర, ఫిబ్రవరి18, ప్రభాతవార్త :** కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు బుధవారం పూర్ణాహుతితో ముగిసాయి. ఆలయంలో మంగళవారం రాత్రి 8 గంటలకు వసంతోత్సవం, పుష్పయాగము తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో చివరి రోజు స్వామివారికి మహన్యాస రుద్రాభిషేకం,సాముహిక అభిషేకాలు, రుద్రస్వాహకార హోమం, క్షేత్రదిగ్బలి, పూర్ణాహుతి, వేద ఆశీర్వచనంతో బ్రహ్మోత్సవాలు ముగిసాయని ఆలయ చైర్మన్ తటాకం వెంకటేష్ తెలిపారు. బ్రహ్మోత్సవాలలో చివరి రోజు కావడంతో గ్రామీణ ప్రాంత ప్రజలు కుటుంబ సభ్యులతో కలిసి కీసరగుట్టకు చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. అంగడిలో భక్తులు వివిద రకాల వస్తువులను కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ కట్టా సుధాకర్‌రెడ్డి, ఫౌండర్ ట్రస్టీలు, ట్రస్టు బోర్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# వెంచర్ జంతర్ మంతర్


కబ్జా చేయటానికి ట్రాక్టర్‌తో చదును చేయిస్తున్న అక్రమార్కులు

### ప్రభుత్వ నిబంధనలకు తూట్లు

- వేంకటేశ్వర వెంచర్ పేరుతో 23 ఏళ్ల క్రితం 21.2 ఎకరాల విస్తీర్ణంలో లేఅవుట్
- కమ్యూనిటీ అవరాల కోసం ఖాళీగా ఉంచిన ఎకరంన్నర స్థలం
- రూ. 5 కోట్లు విలువైన భూమిపై తాజాగా అక్రమార్కుల కన్ను
- స్థలాన్ని చదును చేసి ఆక్రమించే ప్రయత్నం
- వెంచర్ యజమానే అమ్మారంటూ కబ్జాదారుడి బుకాయింపు
- స్థానికుల ఫిర్యాదుతో అడ్డుకున్న మున్సిపల్ కమిషనర్



**షాద్‌నగర్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** ప్రజా ప్రయోజనాల కోసం వదిలేసిన పార్కు స్థలంపై కొందరు కన్నేశారు... ఎలాగైనా ఆ స్థలం ఆక్రమించి సొమ్ము చేసుకోవాలని పథకం వేశారు... అనుకున్నదే తడవుగా పావులుకదిపి దర్జాగా వెంచర్‌లో ఓపెన్ స్పేస్‌గా చూపిన కోట్ల విలువైన స్థలాన్ని చదును చేసేశారు... ఈ స్థలం మాదే అంటూ బీరాలు పలికారు. అనుకోని ఈ పరిణామాన్ని చూసిన ప్లాట్ల ఓనర్లు ఒక్కసారిగా ఆందోళనతో అధికారులకు ఫిర్యాదు చేసిన సంఘటన షాద్ నగర్ మున్సిపల్ పరిధిలోని ఫరూక్ నగర్ పట్టణ శివారులో వెలుగు చూసింది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.

షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలోని ఫరూఖ్ నగర్ శివారులోనీ సర్వే నెంబర్ 28 లో దాదాపు 23 సంవత్సరాల క్రితం సుమారు 21ఎకరాల 20 గుంటల విస్తీర్ణంలో వేంకటేశ్వర వెంచర్ పేరుతో గ్రామ పంచాయతీ లేఔట్ వేశారు. అప్పట్లో చిరు వ్యాపారస్తులు, ఖాయా కష్టం చేసుకుని బ్రతికే పేద ప్రజలు రూపాయి రూపాయి కూడబెట్టి స్వంత ఇల్లు నిర్మాణం చేసుకోవాలి అనే ఆశతో వేంకటేశ్వర వెంచర్‌లో ప్లాట్లను కొనుగోలు చేశారు.

విశాలమైన రోడ్లు 33 ఫీట్లు, 40 ఫీట్లు వెంచర్ మ్యాప్‌లో చూపిన విధంగా ఓపెన్ స్పేస్‌లను చూసిన జనం తమకు అనుకూలమైన ప్లాట్లను ఎంచుకుని అందుకు తగ్గట్టుగా వెంచర్ నిర్వాహకులకు ధర చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఈ తతంగం పూర్తయిన 20 ఏళ్ల తరువాత కొంతమంది వ్యక్తులు మంగళవారం వేంకటేశ్వర వెంచర్‌లో ప్రజా ప్రయోజనాల కోసం వదిలేసిన సుమారు రూ.5 కోట్ల విలువైన ఓపెన్ స్పేస్ స్థలాన్ని కబ్జా చేసే ప్రయత్నం చేశారు. వెంచర్ మ్యాప్ లో ఓపెన్ స్పేస్‌గా ఉన్న స్థలాని డోజర్‌లతో చదును చేశారు.

మున్సిపల్ స్థలం అనే బోర్డును తీసేసి యెదేచ్ఛగా హద్దులు తొలగించారు. ఇది గమనించిన వెంకటేశ్వర వెంచర్లోని ప్లాట్ల యజమానులు కొందరు ఇది పార్క్ స్థలమని ఎందుకు ఇలా చేస్తున్నారని అడ్డుకుని మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశారు. గతంలో మున్సిపాలిటీ అధికారులు ఈ స్థలం మున్సిపాలిటీకి చెందిందని బోర్డు కూడా ఏర్పాటు చేసినట్లు, సదరు బోర్డును కూడా కబ్జాకు యత్నించిన వారు తొలగించారని ప్లాట్ల యజమానులు వాపోతున్నారు. ప్రజా ప్రయోజనాల కోసం ఉపయోగపడే విలువైన స్థలాన్ని కబ్జా కాకుండా కాపాడాలని బాధితులు అధికారులను కోరుతున్నారు.

**కబ్జాదారులపై చర్యలకు డిమాండ్**

ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ప్లాట్ల యజమానులు కోరుతున్నారు. కబ్జాపై స్పందించిన మున్సిపల్ కమిషనర్‌వెంకటేశ్వర కాలనీలో కబ్జా జరిగిన వ్యవహారంపై స్థానికులు మున్సిపాలిటీకి ఫిర్యాదు చేయగా కమిషనర్ సునీత రెడ్డి వెంటనే స్పందించారు. పార్కు స్థలాన్ని చదును చేస్తున్న వాహనాన్ని అక్కడి నుండి పంపించేశారు. ఈ దుశ్చర్యకు పాల్పడే యూనుస్ అనే వ్యక్తిని అక్కడినుండి మున్సిపల్ సిబ్బంది పంపించేశారు.

ఏదైనా డాక్యుమెంట్లు ఉంటే వచ్చి కార్యాలయంలో కలవాలని అంతేతప్ప ప్రభుత్వ స్థలంలో ఇక్కడ పనులు చేపట్టకూడదని అభ్యంతరాలు ఉన్నప్పుడు ఇక్కడికి రాకూడదని మున్సిపల్ సిబ్బంది తెలియజేశారు.



బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే శంకర్

# అర్ధరాత్రి ఘోర ప్రమాదం

### కారును ఢీకొట్టి వెళ్లిపోయిన గుర్తుతెలియని వాహనం

### ఇద్దరు మృతి- ముగ్గురికి గాయాలు

**షాద్‌నగర్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** రాయికల్ టోల్ ప్లాజా దగ్గర అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం పాలైన సంఘటన పై స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గుర్తుతెలియని వాహనం ఇన్నోవా క్రిస్టా కారును ఢీకొనడంతో కారులో ప్రయాణిస్తున్న ఐదుగురిలో ఇద్దరు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతులు రంగారెడ్డి జిల్లా తుర్కయంజాల్ కు చెందిన పి.పురుషోత్తం రెడ్డి, గంగిరెడ్డి మధుసూదన్ రెడ్డిగా గుర్తించారు. మిగతా ముగ్గురు తీవ్రంగా గాయపడగా, వారిని సమీప ఆసుపత్రికి తరలించారు. అరుణాచలం యాత్ర ముగించుకుని హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణంలో ఉన్న సమయంలో ఈ దుర్ఘటన జరిగిందనీ స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. మృతదేహాలు ఆసుపత్రిలో ఉండగా వాటిని సందర్శించి ఎమ్మెల్యే సంతాపం వ్యక్తం చేశారు. వెంటనే పోస్టుమార్టం తదితర కార్యక్రమాలు నిర్వహించి శవాలను బంధువులకు అప్పగించాలని ఎమ్మెల్యే శంకర్ వైద్యులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలపై వాహనదారులు ఎల్లప్పుడూ జాగ్రత్త వహించాలని కోరారు.

**కులమతాలకు అతీతంగా అభివృద్ధి చేస్తా**
మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్
24 మంది డిప్యూటీ ఇన్‌స్పెక్టర్లపై వేటు
2

# జడ్పీపై ఫోకస్

- 20 మండలాల్లో మెజార్టీకి పావులు
- వికారాబాద్, పరిగిపై సిఎం ప్రత్యేక దృష్టి
- మున్సిపల్ ఫలితాల తీరుతో ముందస్తు వ్యూహాలకు దిశానిర్దేశం




**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** జిల్లా, మండల పరిషత్ ఎన్నికలపై కాంగ్రెస్ అధిష్టానం దృష్టి సారించింది. పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో అనుకూల ఫలితాలు రావడంతో జోష్ మీదున్న శ్రేణులు అదే ఊపులో రానున్న ఎన్నికలకు సిద్ధమవుతున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ కాంబినేషన్ సక్సెస్‌ఫుల్‌గా సాగుతున్నందున గతంలో వైయస్, డీఎస్ జోడీని గుర్తు చేసుకుంటున్నారు. అప్పట్లో స్థానిక సంస్థలలో కాంగ్రెస్‌దే పైచేయిగా నిలిచింది. సీన్ మళ్లీ రిపీట్ అవుతోందని ఆ పార్టీ నేతలు వ్యాఖ్యానిస్తున్నారు. రెండు రోజుల క్రితమే మున్సిపల్ ఎన్నికల్లో విజయకేతనం ఎగురేవేసి ఉరకలేస్తున్న ఉత్సాహంతో మండల, జిల్లా పరిషత్ ఎన్నికల్లో ఫలితాలు తీసుకువస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో 20 మండలాల్లో మెజార్టీ స్థానాలను కైవసం చేసుకునే దిశగా పార్టీ అధిష్టానం పావులు కదుపుతోంది. ప్రస్తుతం వికారాబాద్, పరిగి మున్సిపాలిటీల్లో నువ్వానేనా అన్నరీతిలో ఫలితాలు రావడం పట్ల సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించినట్లు సమాచారం. తాండూరు, పరిగిలో మేజిక్ ఫిగర్ రావడం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేసినా పరిగి, వికారాబాద్‌లో మరింత ఊపు తెచ్చేందుకు యత్నిస్తున్నారని తెలిసింది. మరోవైపు బీఆర్ఎస్ కూడా గట్టి ప్రయత్నం చేస్తోంది. మొన్నటి మున్సిపల్ ఎన్నికల్లో పరిగి, వికారాబాద్‌లో గట్టి పోటీ ఇవ్వడమే కాకుండా తాండూరులో 12 మంది కౌన్సిలర్లను గెలిచామని బీఆర్ఎస్ శ్రేణులు గుర్తు చేస్తున్నారు. ఇలా ఉండగా ఎన్నికల నోటిఫికేషన్ వెలువడక ముందే రైతు బంధు పథకం కింద రైతులకు నగదు జమ చేసేందుకు సర్కార్ సిద్ధమవుతున్నట్లు అధికారవర్గాల సమాచారం.

## అట్టహాసంగా నందారం బాధ్యతలు

### కొత్త పాలకవర్గానికి సిఎం సోదరుడు ఘన సత్కారం

**కొడంగల్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** కొడంగల్ మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికైన నందారం ప్రశాంత్ పదవి బాధ్యతలు చేపట్టారు. బుధవారం నాయకులు, కార్యకర్తలు. అభిమా నులతో కలిసి మంగళవాయిద్యాల నడుమ మున్సిపల్ కార్యాల యా నికి చేరుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ బల రాంనాయక్, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది నూతన చైర్మన్‌తో పాటు కౌన్సిలర్‌లకు ఘనస్వాగతం పలికారు. అనంతరం వేద పండితుల వేద మంత్రాలతో ఆశ్వీరచనం అందించారు. కార్యకర్తలు, నాయకుల కోలాహలం మధ్య తన ఛాంబర్‌లో నందారం పదవీ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జ్ ఎనుముల తిరుపతిరెడ్డి ముఖ్య అతిధిగా హాజరై కొత్త పాలక వర్గాన్ని శాలువా, పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్‌నాయక్, కోస్గి మున్సిపల్ చైర్మన్ నాగులపల్లి నరేందర్, వార్ల విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## 24న ఆర్టీసి కార్మికుల చలో సెక్రటరియేట్

**శామీర్‌పేట, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** ఆర్టీసి రక్షణ కోసం, సంఘాల కోసం, సమస్యల సాధన కోసం ఈ నెల 24వ తేదీన ఛలో సెక్రటరియేట్ కార్యక్రమాన్ని టిజిఎస్ జెఎసి చేపట్టినట్లు హకీంపేట్ ఆర్టీసి డిపో జెఎసి నాయకులు పేర్కొన్నారు. బుధవారం శామీర్‌పేట మండలంలోని హకీంపేట్ ఆర్టీసి డిపో వద్ద ఛలో సెక్రటరియేట్ కార్యక్రమ పోస్టర్‌ను జెఎసి నాయకులు ఆవిష్కరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల అమలుకై ఛలో సెక్రటరియేట్ కార్యక్రమాన్ని టిజిఎస్ జెఎసి తీసుకుందని నాయకులు అన్నారు. 24న మధ్యాహ్నం 2గంటలకు నగరంలోని ఇందిరాపార్కు నుంచి ఛలో సెక్రటరియేట్ కార్యక్రమం ఉంటుందని సమస్యల సాధన కోసం సర్కార్‌పై సమరం అంటూ ఈ కార్యక్రమంలో ఆర్టీసి ఉద్యోగులు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని హకీంపేట్ డిపో జెఎసి నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ రీజియన్ ఆర్టీసి జెఎసి చైర్మన్ గోపు శ్రీనివాస్, డిపో జెఎసి నాయకులు నామాల కృష్ణ, నాగరాజు, రమేశ్, గ్యారెజ్ సెక్రటరీ రఘు, రాంచందర్, సుజిత్, మౌలానా తదితరులు పాల్గొన్నారు.


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జెఎసి నాయకులు

# పగ్గాలిచ్చాం పరుగు పెట్టండి

- కొత్త ప్రజా ప్రతినిధులకు సవాళ్లు విసురుతున్న పట్టణ సమస్యలు
- ఎండమావిగా డివిజన్ కార్యాలయాల ఏర్పాటు
- చిరు వ్యాపారులకు స్థలం కొరత
- మూడు దశాబ్దాలుగా పరిష్కారం జూనియర్ కళాశాల స్థల వివాదం
- ఎన్నికల హామీలు గుర్తు చేస్తున్న స్థానికులు
- ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని కోరుతున్న ప్రజలు

మున్సిపల్ ఎన్నికల సందడి ముగిసింది. కొత్త పాలకవర్గం కొలువుదీరింది. అందలమెక్కిస్తే అంత చేస్తాం.. ఇంత చేస్తాం.. అంటూ అభ్యర్థులు ఓటర్లకు అరచేతిలో వైకుంఠం చూపించారు. ఓటర్లు కూడా అందరి మాటలను ఆలకించి తమదైన తీర్పును ప్రకటించారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోవటానికి కొత్త పాలకవర్గ సభ్యులు కృషి చేయాలని స్థానికులు కోరుతున్నారు. ఐదేళ్ల పాలనలో ప్రజల మనసు గెలిస్తేనే మరో ఛాన్స్ వస్తుందని పట్టణంలోని విద్యావేత్తలు పేర్కొంటున్నారు.




**ఆమనగల్లు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** మేజర్ గ్రామ పంచాయతీ నుండి మున్సిపాలిటీ హోదా వచ్చినా.. సౌకర్యాల పరంగా ఒరిగింది ఏమీ లేదు. దశాబ్దాలుగా వేధిస్తున్న సమస్యలతోపాటు కొత్తగా పుట్టుకొస్తున్నాయి. పూర్వపు పట్టణంతోపాటు, కొత్తగా వెలుస్తున్న కాలనీలలో మౌలిక వసతులు లేవు. పలు చోట్ల నేటికి సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ, మంచినీటి సరఫరా సౌకర్యాలు లేవు. పగలంతా అలిసిన మనసులకు కాస్తంత ఆహ్లాదం వెతుక్కోవాలంటే ఒక్క పార్కు కనిపించదు. విద్యార్థులు, యువతలో ఆటల పట్ల ఆసక్తి, క్రీడా పటిమ ఉన్నా.. తగిన స్టేడియం లేదు. మిని స్టేడియం ఏర్పాటు ఎన్నికల హామీకే పరిమితమైంది. గుట్టలు, కొండలే విద్యార్థులకు ఆట స్థలాలు. చిరువ్యాపారులకు నిలువ నీడ లేదు. నివాసాలపై విద్యుత్ తీగలు కిందకు వేళాడుతూ ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అన్నట్లు ఉన్నాయి.

**డివిజన్ కార్యాలయాలపై ఎమ్మెల్యే హామీ**


జిల్లాల విభజనలో ఆమనగల్లు, తలకొండపల్లి, మాడ్గుల, కడ్తాల మండలాలు మహబూబ్‌నగర్ వీడి రంగారెడ్డి జిల్లాలో కలవడం ప్రజలకు శాపంగా మారింది. ప్రస్తుతం ఆమనగల్లుతోపాటు నాలుగు మండలాల ప్రజలు డివిజన్ కార్యాలయాల సేవలకు సుధూర ప్రాంతాలకు వెళ్ళవలసి వస్తుంది. దీంతో ముఖ్య కూడలిగా పేరుగాంచిన ఆమనగల్లు పూర్వ సమితిలో డివిజన్ కార్యాలయాలు ఏర్పాటు చేయాలనే డిమాండ్ అధికంగా ఉంది.

మొన్న జరిగిన ఎన్నికల ముందు ప్రస్తుత ఎమ్మెల్యే మున్సిపాలిటిని అధికార పార్టీకి కట్టబెడితే డివిజన్ కార్యాలయాలు తీసుకువస్తానని ప్రజలకు హామి ఇచ్చారు.

**నివాసాల మధ్య నుంచి డంపింగ్‌యార్డు మారుస్తారా?**

పట్టణం సమీపంలో నూతనంగా అభివృద్ధి చెందుతున్న కమలమ్మకాలనీలో డంపింగ్‌యార్డు ప్రధాన సమస్యగా మారింది. దోమలు, ఈగలు స్వైర విహారం,

మిగతా 2లో





సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ మనుచౌదరి, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి,రాష్ట్ర తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్‌పర్సన్ జి.వెన్నెల, అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, తదితరులు

## కలెక్టరేట్‌లో జిల్లా విజిలెన్స్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ, మాన్యువల్ స్కావెంజింగ్ కమిటీ సమావేశం మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి ఆధ్వర్యంలో జరిగింది. దీనిలో మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్‌పర్సన్ జి.వెన్నెల, అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డిలు పాల్గొన్నారు. బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని కార్యాలయంలో జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ, మాన్యువల్ స్కావెంజింగ్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ మనుచౌదరి ఆధ్వర్యంలో జరిగింది. దీనిలో వారితో పాటు డిఆర్‌ఓ హరిప్రియ, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి, డివిఎంసి కమిటీ సభ్యులు జి.వినోద్, పోలీసు అధికారులు, రెవెన్యూ అధికారులు, జిల్లా సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## విబిజీ రామ్‌జీతో పని దినాల పెంపు

**-బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సదానంద్ రెడ్డి**

**వికారాబాద్,ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం ఇటీవల మార్చిన విబిజీ రామ్‌జీ పథకంలో ఉపాధి హామీ కూలీల పని దినాల ు 100 రోజుల నుంచి 125 రోజులకు పెంచడం జరిగిందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు టి.సదానంద్ రెడ్డి తెలిపారు. బుధవారం వికారాబాద్ మండలంలోని మైలార్ దేవరంపల్లి గ్రామంలో రైతులకు జీ రామ్ జీ పథకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 60,40 నిష్పత్తిలో కేటాయించి గ్రామాలలో అవసరమైన మౌళిక వసతుల ు ఏర్పాటు చేసుకోవచ్చున్నారు. జీరామ్ జీ పథకం ఉపాధి హామీ కూలీలకు ఉపాధి నిచ్చే పథకం మాత్రమే కాదని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ ను బలోపేతం చేస్తుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం జి రాంజీ పథకానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని, బడ్జెట్‌లో 95,692 కోట్ల రూపాయల ు కేటాయించిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ అమరేందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ అనంతయ్య, ఉప సర్పంచ్ వసంత,వార్డ్ సభ్యులు ఎస్.అశోక్, నాయకులు ఎం.బస్వాలింగం, అర్థ రాఘవేంద రెడ్డి, దినేష్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు మైలార్ దేవరం పల్లి గ్రామంలో ఎంపీ నిధుల ద్వారా మంజూరైనా సీసీ రోడ్డ ప నుల ు పరిశీలించారు.



## విశిష్ట ప్రతిభా రత్న పురస్కార గ్రహీతలకు సత్కారం

**కీసర, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** హిందీ సేవా సదన్ మహా విద్యాలయ నిర్వహించిన రాష్ట్ర స్థాయి పరీక్షల్లో ప్రథమ స్థానం సాధించిన నాగారం సెరినిటీ పాఠశాల విద్యార్థులు హారిక, ఆరాద్య గవర్నర్ చేతుల మీదుగా 'విశిష్ట ప్రతిభా రత్న' పురస్కారం అందుకోవడం పాఠశాలకు గర్వ కారణమని కరస్పాండెంట్ నోముల జంగిరెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో అగ్రస్థానం సాధించి రూ 2 వేల 500 రూపాయల నగదు పురస్కారం, బంగారు పతకం, ప్రశంసా పత్రం అందుకోవడం విద్యార్థుల ప్రతిభకు నిదర్శనమని అన్నారు. ఈ విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులను అభినందిస్తూ పాఠశాల తరపున విద్యార్థులను ప్రత్యేకంగా సత్కరించి అభినందించారు. భవిష్యత్తులో కూడా మరిన్ని విజయాలను సాధించి పాఠశాల పేరును రాష్ట్ర స్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిలబెట్టాలని ఆకాంక్షించారు.



మాట్లాడుతున్న రాఘవేందర్‌రెడ్డి

## ప్రజా ప్రతినిధులు సేవకులుగా పనిచేయాలి

**పెద్దేముల్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** ప్రజాప్రతినిధులు ప్రజాసేవకు అంకితం కావాలని చిట్టెపు రాఘు వేంద ర్‌రెడ్డి అన్నారు. బుధవారం పెద్దేముల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో చిట్టెపు రాఘవేందర్‌రెడ్డి, సొసైటి మాజీ చైర్మెన్ ద్యావరి విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ చిట్టెపు ప్రకాష్‌రెడ్డి 40 ఏళ్ళు రాజకీయంగా సేవలు అందించిన ఆయన ఎటువంటి పదవులు ఆకాంక్షించలేదని అన్నారు. ప్రజాసేవే పరమార్థంగా భావించి ప్రజలకు తనవంతు సహాయ సహకారాలు అందించారని గుర్తుచేశారు. ప్రజలకు సేవలు అందించిన ప్రజా ప్రతినిధులకు పార్టీలకు అతీతంగా ఆయన జ్ఞాపకార్థంగా మండలానికి చెందిన రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి తాజా, మాజీ ప్రజాప్రతినిధులను ఈ నెల 22న ఆదివారం ఉదయం 9 గంటలకు పెద్దేముల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో సన్మానించనున్నట్లు తెలిపారు. ఈ సన్మాన సభకు తాజా, మాజీ ప్రజా ప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## మసీదులకు రంజాన్ కళ తీసుకురండి

**ఎమ్మెల్యే వివేకానంద్ హామీ**

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త**

రంజాన్ పర్వదినం శాంతి, సహనం, సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలుస్తుందని కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కె.పి. వివేకానంద్ అన్నారు. బుధవారం కుత్బుల్లాపూర్ జోనల్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాలులో మైనార్టీలతో కలిసి నియోజకవర్గ పరిధిలోని అన్ని సర్కిళ్ల మున్సిపల్ కమిషనర్లు, వివిధ విభాగాల అధికారులు, సిబ్బందితో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మసీదుల వద్దపారిశుద్ధ్య నిర్వాహణ, తాగునీటి సదుపాయం, వీధిదీపాల ఏర్పాటు, రహా దార్ల నిర్వాహణ, చెత్త తరలింపు, వీధికుక్కల బెడద నివారణ వంటి అనేక అంశాలలో ప్రత్యేక జాగ్రత్తచర్యలు చేపట్టాలని సూచించారు. సమావేశంలో చింతల్ డిప్యుటీ కమిషనర్ లావణ్య, జీడిమెట్ల సర్కిల్ డిప్యుటీ కమిషనర్ డి.శంకర్‌రెడ్డి, నిజాంపేట్ సర్కిల్ డిప్యుటీ కమిషనర్ సాబేర్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

# పగ్గాలిచ్చాం.. పరుగు పెట్టండి

(మొదటి పేజీ తరువాయి)

దుర్వాసన, చెత్తను కాల్చడం, పొల్యుషన్ సమస్య రోజురోజుకు అధికమవుతోంది. పట్టణంలో సేకరించిన వ్యర్థా లు తీసుకువచ్చి తమ ఇళ్ల ముందు డంప్ చేయడం ఏమిటని స్థానికులు పేర్కొంటున్నారు. డంపింగ్‌యార్డులో కంఫోర్టు చేసే మిషన్లు ఏర్పాటు చేయకపోవడంతో డంపింగ్ యార్డు ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.

**మినీ ట్యాంక్‌బండ్ కలేనా?**

ఆమనగల్లు పట్టణ సమీపంలోని సురసముద్రం చెరువును మిని ట్యాంక్‌బండ్‌గా గుర్తించి పదేళ్ళవుతుంది. మొదట 6.5కోట్లు మంజూరు చేసిన పనులు పూర్తికాక చేతులు ఎత్తివేశారు. నాటి నుండి నేటి వరకు పనులలో ఒక్క అడుగు ముందుకు పడలేదు. అయితే సుందరీకరణ పనులు పూర్తి చేయాలనే లక్ష్యంతో మూడేళ్ళ క్రితం మున్సిపాలిటి నిధులు రూ. 2.50కోట్లు మంజూరు చేశారు. అయినా నేటికి ఒక్క పని నోచుకోక నాడు పాతిన శిలాఫలకం నేటి వరకు దిష్టిబొమ్మలాగే దర్శనమిస్తోంది.

**పన్ను వసూళ్లపై ఉన్న శ్రద్ధ చిరువ్యాపారుల వసతులపై లేవా?**

పట్టణంలో నిర్దేశించిన స్థలం లేకపోవడంతో చిరు వ్యాపారులు ప్రధాన రోడ్ల వెంట వ్యాపారం చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నారు. వర్షాకాలం, ఎండాకాలంలో వీరి బాధలు



మార్కెట్ సౌకర్యం లేకపోవడంతో బహిరంగ ప్రదేశంలోనే చిరు వ్యాపారుల దుకాణాలు

వర్ణనాతీతం. కనీసం ఎక్కడ త్రాగునీరు సౌకర్యం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు గురౌతుంటారు. గత ఆర్థిక సంవత్సరంలో మున్సిపాలిటికి 30లక్షలకు పైగా ఆదాయం సమకూర్చిన వారికి కావలసిన సౌకర్యాలు మాత్రం కల్పించలేదు. కనీసం వారి కోసం ఒక్కపైసా ఖర్చుపెట్టలేదనే ఆరోపణ బలంగా ఉంది. ప్రస్తుతం కూరగాయలు, పండ్లు, చేపలు, మాంసం విక్రయాలు రోడ్లమీదనే చేస్తుండడం ప్రజల ఆరోగ్యానికి చేటుగా పరిణమిస్తుంది. వీరికి సరైన స్థలం కేటాయించి అక్కడికి తరలిస్తే ప్రధాన రహదారిపై వాహనాలకు ఎదురవుతున్న ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం లభిస్తుంది.

**రహదారుల రూపు మారేనా?**



నివాస ప్రాంతాల మధ్యలో డంపింగ్ యార్డు

పేరుకు మున్సిపాలిటీ అయిన పలు కాలనీలను సీసీరోడ్లు, అండం ్డ్రైనేజీలు, మంచినీటి పైప్‌లైన్ల కొరత వేధిస్తోంది. పారిశుద్ధ్య చర్యలు మీదమీదనే ఉండడంతో ఎక్కడి దుమ్ము అక్కడే పేరుకుపోతోంది. అంతర్గత రహదారులలో రోడ్ల వెంట పిచ్చి మొక్కలు పెరిగిపోతున్నా పట్టించుకోవడంలేదు. కాలనీలలో పారిశుధ్య చర్యలు నిరంతరం లేక పోవడంతో చెత్త చెదారం దర్శనమి స్తున్నాయి.

**ఆహ్లాదానికి చోటు ఇస్తారా?**

ఆమనగల్లు పట్టణం వేగంగా అభివృద్ధి చెంది కిలోమీటర్ల పొడవున విస్తరిస్తున్నా ప్రజలకు ఎక్కడ సరైన పార్కులు లేకపోవడం శోచనీయం. వేల సంఖ్యలో జనాభా కల్గిన పట్టణానికి పార్కులు లేకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. లెక్కకు మించి వెంచర్లు పుట్టుకొస్తున్నా వాటిలో మున్సిపాలిటీకి కేటాయించిన స్థలాలను అభివృద్ధి పరచకపోవడంతో పిచ్చి మొక్కలతో వెక్కిరిస్తున్నాయి. పార్కుల ఏర్పాటుకు గతంలో కృషి జరిగిన కార్యరూపం అర్థాంతరంగా ఆగిపోయి ముందడుగు పడలేకపోతుంది.

## ప్రణాళికాబద్ధంగా అందరి అవసరాలూ తీరుస్తా : చైర్మన్ పత్యనాయక్



ప్రజా కాంక్షలకు అనుగుణంగా పట్టణాన్ని అభవృద్ధి చేస్తామని మున్సిపాలిటీ చైర్మన్ పత్యనాయక్ తెలిపారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎంపి మల్లురవి సహకారంతో ప్రజలు కోరుకునే విధంగా తీర్చిదిద్దుతానన్నారు. ముఖ్యంగా డంపింగ్‌యార్డు తరలింపు, ప్రభుత్వ జూనియర్ కళాశాల స్థల సమస్య పరిష్కారం, డివిజన్ కార్యాలయాల ఏర్పాటుపై ప్రధానంగా దృష్టి సారించనున్నట్లు వివరించారు. 15 వార్డులకు సమప్రాధాన్యతనిచ్చి మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగుతానని చెప్పారు. పట్టణాభివృద్ధిలో మిత్రపక్షంతో ముందుకు సాగుతానని, ఎవ్వరిని శత్రువులుగా భావించకుండా ప్రజాసేవ చేస్తానని చైర్మన్ పత్యనాయక్ తెలిపారు.



శేఖర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

## తెలంగాణ ఉద్యమ నేత శేఖర్‌కు నివాళి

**షాద్‌నగర్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** షాద్ నగర్‌లో ఎంపీడీవో కార్యాలయం ఆవరణలోని అమరవీరుల స్థూపం దగ్గర తెలంగాణ మలిదశ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ప్రజా కళాకారుడు తెలంగాణ కళామతల్లి ముద్దుబిడ్డ పాప కంటి శేఖర్ 11వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా షాద్ నగర్ తాలూకా జేఏసీ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించడం, ఆయన ఉద్యమ సేవలను స్మరించుకోవడం వంటి కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. తెలంగాణ సాధన కోసం అహర్నిశలు శ్రమించిన పాపకంటి శేఖర్ త్యాగస్ఫూర్తి, ఉద్యమ నిబద్ధత యువతకు మార్గదర్శకమని ఉద్యమ నాయకులు పేర్కొన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించడం ప్రతి తెలంగాణవాసి బాధ్యత అని అన్నారు. ఈ వర్ధంతి కార్యక్రమానికి ఉద్యమకారులు, ప్రజా ప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేసి పాప కంటి శేఖర్ కు జోహార్లు అర్పించారు. ఇట్టి కార్యక్రమంలో తాలూకా చైర్మన్ ఏం జనార్ధన్,వైస్ చైర్మన్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ టీ కరుణాకర్, తాలూకా కన్వీనర్ గ్రంథాలయ కమిటీ వైస్ చైర్మన్ నక్క బాల్ రాజ్ యాదవ్, హెల్త్ సూపర్వైజర్ జక్కుల శ్రీనివాస్, కొందుర్గు మండల మాజీ వైస్ ఎంపీపీ మంగులాల్ నాయక్, సిఐటియు రాజు నాయక్, పాప కంటి శేఖర్ తమ్ముడు. పాపగంటి కృష్ణ, మాణిక్యం సీతారాం, భీష్వ కృష్ణయ్య, మందారం నర్సింలు, ఏఐఎస్ఎఫ్ పవన్, రవీంద్రనాథ్, ఆర్టీసీ అర్జున్ కుమార్, కేశంపేట్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడ వీరేశం, గాయకుడు శివ,చౌదరి గూడెం మండలం ఎలుకగూడెం సర్పంచ్ చాకలి బందయ్య,పద్మారం మాజీ సర్పంచ్ చెన్నిగారి నర్సింలు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెన్నవరం వెంకట్ నర్సింహారెడ్డి, పద్మారం వెంకటేష్ యాదవ్,ఎస్సీ సెల్ కన్వీనర్ అశోక్, భీమయ్య, వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు నవీన్, కృష్ణకుమార్ లు ఘనంగా నివాళులర్పించడం జరిగింది.

## ఆర్మీలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం: కలెక్టర్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** ఇండియన్ ఆర్మీలో చేరటానికి ఆసక్తి ఉన్న అభ్యర్థులు వెబ్ ఫోర్టల్‌లో నమోదు చేసుకోవాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి సూచించారు. ఈ నెల 18వ తేదీ నుంచి 1ఏప్రిల్ వరకు వెబ్ పోర్టల్ అందుబాటులో ఉంటుందని ఆసక్తి ఉన్న వారు డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. జాయిన్ ఇండియన్‌ఆర్మీ.ఎన్ఐసి.ఇన్ వెబ్‌లో నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. తెలంగాణ నుంచి పెద్ద సంఖ్యలో యువకులు ఇండియన్ ఆర్మీలో చేరేలా చేయటానికి రిక్రూటింగ్ ఇయర్-2027 కోసం ఇండియన్ ఆర్మీలో అగ్నివీర్ (అన్ని కేటగిరిలు) కోసం రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్ వచ్చినట్లు డబ్ల్యు డబ్ల్యుడబ్ల్యు.జాయిన్ ఇండియన్‌ఆర్మీ. ఎన్ఐసి.ఇన్ వెబ్ పోర్టల్‌లో ఆసక్తి ఉన్న అభ్యర్థులు నమోదు చేసుకోవాలని కలెక్టర్ మనుచౌదరి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## గీత కార్మికుల సంఘం నేత సాయిబాబగౌడ్‌కు నివాళి

**శామీర్‌పేట, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** జిల్లా గీత పనివారల సంఘం నాయకులు లింగొళ్ల సాయిబాబగౌడ్ ఇటీవల మృతిచెందటంతో ఆయన చిత్రపటానికి .రాష్ట్ర గీతపనివారల సంఘం ప్రధాన కార్యదర్శి డిజి సాయిలుగౌడ్ పూలు వేసి సంతాపం వ్యక్తం చేసి నివాళులు అర్పించారు. సాయిబాబగౌడ్ అమర్‌హై అంటూ నినాదాలు చేశారు. బుధవారం శామీర్‌పేట మండలంలోని యాడారం గ్రామంలో స్వర్గీయ లింగొళ్ల సాయిబాబగౌడ్ నివాసం వద్ద దశదినకర్మ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర గీతపనివారల సంఘం ప్రధాన కార్యదర్శి డిజి సాయిలుగౌడ్ పాల్గొని ప్రగాఢ సంతాపం తెలిపి బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుబూతిని తెలియజేశారు. జిల్లా గీతపనివారల సంఘం నాయకులు సాయిబాబగౌడ్ అనారోగ్యంతో ఉండి మృతిచెందటం బాధాకరమని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిజి సాయిలుగౌడ్‌తో పాటు యాడారం గ్రామ కౌన్సిలర్ హనుమాన్‌దాస్‌గౌడ్, పలువురు గీతపనివారల సంఘం సభ్యులు,పలువురు పాల్గొని నివాళులు అర్పించారు.



నివాళులు అర్పిస్తున్న ప్రధాన కార్యదర్శి సాయిలుగౌడ్

## గులాబీ గూటికి చింతకుంట సర్పంచ్

**ధారూరు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** ధారూర్ మండల రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. మండల పరిధిలోని చింతకుంట గ్రామ సర్పంచ్ చంద్రయ్య, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మండల కేంద్రంలో ఉత్సాహభరిత వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కొత్తగా చేరిన నాయకులకు ఆత్మీయంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ మాట్లాడుతూ, గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం బిఆర్ఎస్ పార్టీ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలపై విశ్వాసం ఉంచి అనేక మంది నాయకులు పార్టీలో చేరడం ఆనందదాయకమని ఆయన పేర్కొన్నారు. చింతకుంట గ్రామ సర్పంచ్ చంద్రయ్య పార్టీలో చేరడం వల్ల మండలంలో పార్టీ మరింత బలపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.పార్టీలో చేరిన అనంతరం సర్పంచ్ చంద్రయ్య మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతోనే తా ు బిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు స్పష్టం చేశారు. మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ నాయకత్వంలో పనిచేసి, చింతకుంట గ్రామంతో పాటు మండల అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు దేవేందర్, నాయకులు హాఫీజ్ ఖురేషి, జైపాల్ రెడ్డి, ధారూర్ గ్రామ అధ్యక్షులు మహేష్‌తో పాటు మండలంలోని పలు గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా పలువురు ఇతర నాయకులు కూడా బిఆర్ఎస్ పార్టీలో చేరి తమ మద్దతు ప్రకటించారు. రాబోయే రోజుల్లో మరిన్ని చేరికలు ఉంటాయని, దీంతో ధారూర్ మండలంలో పార్టీ బలం గణనీయంగా పెరుగుతుందని నాయకులు ధీమా వ్యక్తం చేశారు.



పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

# సమాజ సేవలో వీరశైవులు ముందుంటారు

**షాద్‌నగర్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** వీరశైవులకు మున్సిపల్ చైర్మన్ పదవిని కేటాయించి అగ్గనూరు బసవేశ్వరుని చైర్మన్ చేయడం ఎంతో గొప్ప విషయమని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు కూకట్ పల్లి వీరశైవ లింగాయత్ సమాజం అధ్యక్షులు అల్లి భద్రప్ప ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా షాద్‌నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం స్థానిక మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్‌ను వీరశైవ లింగాయత్ సమాజం అధ్యక్షులు అల్లిభద్రప్ప, ఉపాధ్యక్షులు మొరగి నర్సింలు, కోట మల్లేశం, ప్రధాన కార్యదర్శి డాక్టర్ పి సుఖశాంతం, కోశాధికారి శివశంకర్ ఆధ్వర్యంలో చైర్మన్ అగ్గనూరు బసవేశ్వర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు అల్లి భద్రప్ప మాట్లాడుతూ.. వీరశైవ సమాజం నుండి అగ్గనూరు బస్వంను చైర్మన్ పదవి కేటాయించడం పట్ల స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సమాజ సేవకు పరితపించే వారిలో వీరశైవ సమాజం ముందుంటుందని తమ రాజకీయ అవసరాలు అభివృద్ధి గుర్తించి రాజకీయంగా ప్రోత్సహించిన సందర్భంగా ప్రభుత్వానికి సైతం వారు ధన్యవాదములు తెలిపారు. ఎంతో సంతోషంగా ఉంది మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్‌తనను చైర్మన్ పదవి వరించడం ఎంతో సంతోషంగా ఉందని ఇదంతా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆశీస్సులేనని చైర్మన్ అగ్గనూరు బసవేశ్వర్ సంతోషం వ్యక్తం చేశారు. కూకట్ పల్లి వీరశైవ లింగాయత్ సమాజం తరపున తనకు సన్మానించడం ఎంతో గర్వంగా ఉందని అన్నారు. వీరశైవుల పట్ల ఎంతో నిబద్ధతతో నిజాయితీతో తనకు అవకాశం కల్పించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 2026 వీర శైవ లింగాయత్ సమాజం డైరీ, క్యాలెండర్‌ను చైర్మన్ బస్వం విడుదల చేశారు.



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న వీరశైవ లింగాయత్ సమాజం నాయకులు

# కులమతాలకు అతీతంగా అభివృద్ధి చేస్తా

**మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్**

**షాద్‌నగర్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** కులమతాలకు అతీతంగా అభివృద్ధి ధ్యేయంగా.. నా మతం అభివృద్ధి అని పట్టణాన్ని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆశీస్సులతో ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే ధ్యేయమని షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బసవేశ్వర్ అన్నారు. బుధవారం ఫరుక్ నగర్ లో షాద్ నగర్ మైనార్టీ సోదరుల మిత్ర బృందం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బస్వం, వైస్ చైర్మన్ అందే మోహన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీఖాన్ బాబర్, కౌన్సిలర్లు గౌస్ జానీ, 12వ వార్డు కౌన్సిలర్ కలంకార్ దిలీప్, 19 వ వార్డు కౌన్సిలర్ ఆరిఫా బేగం అడ్డు, 17వ వార్డు కౌన్సిలర్ నాజియా బేగం సర్వర్ పాషా, 13వ వార్డు కౌన్సిలర్ జరీనా బేగం ముబారక్ అలీ ఖాన్, 15వ వార్డు కౌన్సిలర్ మరియాబేగం సాదిక్‌లను ఘనంగా సన్మానించారు.

షాద్ నగర్, ఫరూక్ నగర్ మైనార్టీ మిత్ర బృందం సీనియర్ పాత్రికేయులు మన్సూర్ అలీ ఖాన్, ఏంఎ సలీం, ఫిరోజ్, కాంగ్రెస్ నేత మసూద్ ఖాన్, మహమ్మద్, హఫీజ్ ఖాన్, పాష, అఫ్సర్, ఫిరోజ్, ఖాలేద్, జమీల్, సలీం తదితర ముస్లిం యువకులు పెద్ద ఎత్తున శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ బస్వం వైస్ చైర్మన్ అందేమోహన్ లు మాట్లాడుతూ.. అన్ని వార్డుల్లో వర్గాలకు మతాలకు కులాలకు అతీతంగా పాలన అందుతుందని కాంగ్రెస్ సర్కార్ ఒక సెక్యులర్ పార్టీ అని అన్నారు. అన్ని వార్డులను నిష్పక్షపాతంగా పాలించేందుకు పాలకమండలి కౌన్సిలర్లతో కలిసికట్టుగా ముందుకు సాగుతుందన్నారు.



మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లను సత్కరిస్తున్న మైనార్టీ నేతలు

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదల సంక్షేమం

**షాద్‌నగర్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** ఫరూఖ్ నగర్ మండలంలోని భీమారం గ్రామ పరిధిలో గల మొల్లొన్ గడ్డ తండాలో పాత్లావత్ మోతి కి గతంలో ఇంద్రమ్మ ఇల్లు సాంక్షన్ కావడం జరిగింది. అట్టి ఇంద్రమ్మ ఇల్లు భూమి పూజ కార్యక్రమానికి ఆదివాసి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శ్రీను నాయక్ అదేవిధంగా మాజీ సర్పంచ్ పూజారి లక్ష్మయ్య తదితర కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీను నాయక్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా కేసీఆర్ టిఆర్ఎస్ నాయకులు చెప్పిన మాటలను నమ్మి డబల్ డబ్బా ఇండ్లు డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తాం కొరకు ఇంటికి అల్లుడు బిడ్డ వస్తే తిప్పలైతున్నది అరుగు మీద పెరుగన్నం తిని అరుగు మీద కాలు జాపి పడుకోవాలని అని కెసిఆర్ టిఆర్ఎస్ నాయకులు అన్నారు.

వాళ్ళ మాటలు నమ్మి పది సంవత్సరాలు వేచి చూసి కళ్ళు కాయలు కాసే విధంగా ఎదురుచూపు చూడడం జరిగింది. కానీ కెసిఆర్ మాటలు నీటి మూటలు టిఆర్ఎస్ నాయకుల మాటలు జుట మటలనే విషయాన్ని ప్రజలు అర్థం చేసుకున్నారు అదేవిధంగా వాళ్లకు తగిన గుణపాఠం చెప్పడం జరిగిందన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలకు అంది ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ శంకరన్న వెంబడి ఎల్లవేళలా ఉంటారని అదేవిధంగా పేదలకు వారి యొక్క జీవితాల్లో వెలుగు నింపడం కోసం కృషి చేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అదేవిధంగా రేవంత్ రెడ్డికి తరపున గ్రామం తరపున హృదయపూర్వక ధన్యవాదాలు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ పూజారి లక్ష్మయ్య వార్డు సభ్యులు పాట్లావత్ శివ తాళ్ల నర్సింలు యాదయ్య కనుగంటి శేఖర్ యాదవ్ సత్యం కూరగాయల చిన్నయ్య కానుగుల సత్యం భద్రు నాయక్ ఠాకూర్ నాయక్ అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న నాయకులు



అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ లక్ష్మి

## బాల్య వివాహాలతో అనర్థాలపై అవగాహన

**ధారూరు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** ధారూర్ మండల పరిధిలోని నాగారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ నిరటి లక్ష్మీ శ్రీనివాస్ అధ్యక్షతన బేటి బచావో-బేటి పడావో కార్యక్రమాన్ని వికారాబాద్ సఖి కేంద్రం వాళ్ళు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, సమాజంలో ఆడపిల్లల రక్షణ, వారి విద్యాభ్యాసం పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా సమాజానికి శాపంగా మారిన బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాల ు వివరించడమే కాకుండా, చిన్న వయసులో పెళ్లిళ్లు చేయడం వల్ల బాలికల ఆరోగ్యం మరియు భవిష్యత్తు ఎలా దెబ్బతింటుందో గ్రామస్తులకు వివరించారు. ఆడపిల్లల ు ఉన్నత చదువులు చదివించడం ద్వారానే కుటుంబ గౌరవం పెరుగుతుందని, చట్టం కల్పించిన రక్షణల ు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి కృష్ణ, సూపర్వైజర్ శాంత బాయ్, డాక్టర్ అజ్ర, అంగన్‌వాడీ టీచర్ అరుణ, రామకృష్ణ రెడ్డి, సూర్యకాంత్,గ్రామస్తులు పాల్గొన్నారు.

## 24 మంది డిప్యూటీ ఇన్‌స్పెక్టర్లపై వేటు

**విద్యాశాఖ ప్రక్షాళనకు కలెక్టర్ చర్యలు**

**చాంద్రాయణగుట్ట, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** హైదరా బాద్ జిల్లా విద్యాశాఖ పరిధిలోని పలు జోన్లు, మండలా లలో విధుల నిర్వాహణలో, పాఠశాల అనుమతులు, అమోదాలు, సిబ్బంది సమస్యలు, నిరభ్యంతర ధృవీకర ణ పత్రాల (ఎన్‌ఓసీ) జారీ, తాత్కాలిక గుర్తింపు పొడగిం పు (ఇటిఆర్) మంజూరు, పదవీ విరమణ ప్రతిపాదనల ప్రాసెసింగ్ తదితర విషయాలలో అవకతవకలకు పాల్పడ టం, ఫిర్యాదులు, ప్రతికూల నివేదికలు, మీడియా కథనా లు, బండ్లగూడ జోన్ జూనియర్ అసిస్టెంట్ ఏసీబీకి చిక్కటం తదితర పరిణామాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి తీవ్ర నిర్ణయం తీసుకున్నారు. జిల్లా లోని 12 జోన్ల డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్(ఈవో)లను, 24 మంది డిప్యూటీ ఇన్‌స్పెక్టర్స్ ఆఫ్ స్కూల్స్ (ఐవోఎస్)లను, జూనియర్ అసిస్టెంట్లును, రికార్డు అసిస్టెంట్లపై సామూహిక వేటు వేశారు. డిప్యుటేషన్ విధానంలో అందరికి స్థాన చలనం చేశారు. జిల్లాలో విద్యాశాఖ స్వేచ్ఛగా, న్యాయంగా, పారదర్శకంగా పనిచేసేలా కొన్ని పరిపాలనా పరమైన మార్పులు చేశారు. బదిలీలు తక్షణమే అమలులోకి వస్తాయని, సంబంధిత డిప్యూటీ ఈవోలు, ఐఓఎస్‌లు, జూనియర్ అసిస్టెంట్లు, రికార్డు అసిస్టెంట్లు తమ తమ స్థానంలో వెంటనే చేరిపోవాలని, లేని పక్షంలో సీసీఎ నిబంధనల మేరకు తగిన చర్యలు తీసుకోనున్నట్లు స్పష్టం చేశారు. డిప్యుటేషన్‌పై బదిలీలు ఇలా ఉన్నాయి.... బహదూర్ పురా డిప్యూటీ ఈవో కె.పోమ్యా నాయక్‌ను సైదాబాద్ కు, బండ్లగూడ డిప్యూటీ ఈవో పి.వీరలక్ష్మిని నాంపల్లికి, చార్మినార్ డిప్యూటీ ఈవో జి.సుజాతను ముషీరాబాద్‌కు బదిలీ చేశారు. వారి స్థానంలో బహదూర్‌పురా డిప్యూటీ ఈవోగా సైదాబాద్ ఈవో డి.సుకన్యను, బండ్లగూడ ఈ వోగా నాంపల్లి ఈవో బి.వెంకటేశ్వర్లును, చార్మినార్ ఈవో గా ముషీరాబాద్ ఈవో కె.శ్రవణ్ కుమారను నియమిం చారు. ఇక బహదూర్‌పురా డిప్యూటీ ఐఓఎస్‌లుగా పి.వెం కట్‌రెడ్డి, ఎస్.నరేందర్ యాదవ్, బండ్లగూడ డిప్యూటీ ఐఓఎస్‌లుగా జి.విశ్వనాథం గుప్తా, కె.బి.జయలక్ష్మి, చార్మినార్ డిప్యూటీ ఐఓఎస్‌లుగా జి.మీనా కుమారి, కె.మదన్‌మోహన్‌లను నియమించారు. అదేవిధంగా జూనియర్ అసిస్టెంట్లు, రికార్డు అసిస్టెంట్లను సైతం మార్చారు. గతంలో ఎన్నడూ లేని విధంగా జిల్లాలోని అన్ని జోన్లలో కింది స్థాయి నుండి పైస్థాయి వరకు ఉద్యో గులను బదిలీ చేయటం చర్చనీయాంశమైయ్యింది.



నారపల్లిలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించిన తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు సరిత తదితరులు.

## ప్రభుత్వ పాఠశాలలను సందర్శించిన టీ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు

**ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 18, ప్రభాత వార్త:** పోచారం డివిజన్ పరిధిలోని పలుగ్రామాలలోని పాఠశాలలను తెలంగాణ రాష్ట్రబాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు గోగుల సరిత బుధవారం సందర్శించి పరిశీలించారు. 8వ డివిజన్ పరిధిలోని నారపల్లి, కాచవాని సింగారం, కొర్రెముల గ్రామాల్లోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలను బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు సరిత స్థానికనాయకులతో కలిసి పర్యటించి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ఆయా పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను ఉపాధ్యా యులతోపాటు విద్యార్థులను అడిగితెలుసుకున్నారు. ఈ కార్య క్రమంలో డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మహిళా అధ్యక్షురాలు ఏర్రమాధవి రాజు, పోచారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఏర్ర రాజు, పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు నాగులపల్లి శ్రీనివాస్, పార్టీ నాయకులు మాటూరి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న సర్పంచ్

## ప్రభుత్వ భవనాలకు భూమి చూపించండి

**కుల్కచర్ల,ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** దీప్లనాయక్ తాండ గ్రామ పంచాయతీలో ప్రభుత్వ భవనాలు నిర్మించడానికి ప్రభుత్వ భూము లను చూపించాలని సర్పంచ్ అంజలి భరత్ నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో తాసిల్దార్‌మనోహార్ చక్రవర్తికి స్థానిక నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అంజలి భరత్ నాయక్ మాట్లాడుతూ..దీప్లనాయక్ తాండ గ్రామపంచాయతీలో రాష్ట్ర ప్రభుత్వ వర్మకంపోస్టు షెడ్డు నిర్మించుటకు ప్రభుత్వ భూమిని చూపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు భీంరెడ్డి,ఎత్తుకాల్వతండా సర్పంచ్ శితరాం నాయక్,మార్కెట్ కమిటి డైరెక్టర్ భరత్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# శివాజీ జయంతి వేళ కళాకారుడి అద్భుత సృష్టి



## రావి ఆకుపై శివాజీ చిత్రం

**దౌల్తాబాద్,ఫిబ్రవరి 18,ప్రభాతవార్త:** ఛత్రపతి శివాజీ మహారాజ్ ధైర్యసాహసాలు,పరిపాలనా దక్షతను స్మరిస్తూ అద్భుతమైన ప్రతి భతో శివాజీపై ఉన్న భక్తిని చాటుకున్నాడు ఓ కళాకారుడు .సుదీర్ఘంగా 27 ఏళ్లపాటు యుద్ధాలు చేపట్టి సువిశాల మరాటా సామ్రాజ్యాన్ని నెలకొల్పిన వీరుడు ఛత్రపతి శివాజీ అని వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ మండలంలోని యాంకి గ్రామానికి చెం దిన ప్రముఖ లీఫ్ ఆర్టిస్ట్ సున్నపు అశోక్ పేర్కొన్నారు .గురు వారంరోజు శివాజీ మహారాజ్ జయంతి సంధర్భంగా వినూత్నంగా రావి ఆకుపై శివాజీ ముఖచిత్రాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ...శివాజీ మహారాజ్ అంటే తనకు ఎంతో గౌరవమని,ఆయన జయంతి సందర్భంగా తనవంతుగా ఈచిన్న కళాఖండాన్ని అంకితం ఇవ్వాలనుకున్నానని కళాకారుడు సున్నపు అశోక్ తెలిపారు.ఈ చిత్రాన్ని చూసిన పలువురు స్థానికులు అశోక్‌ను అభినందనలతో ముంచెత్తారు.

## ఛత్రపతి శివాజి మహరాజ్ విగ్రహావిష్కరణ విజయవంతం చేయాలి

**కట్టర్ హిందూ టైగర్ బాలు యాదవ్**

**కుల్కచర్ల,ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** నేడు కామునిపల్లి గ్రామంలో ఏర్పాటు చేస్తున్న ఛత్రపతి శివాజి మహారాజ్ విగ్రహవిష్కరణ విజయవంతం చేయాలి కట్టర్ హిందూ కమిటి సభ్యులు టైగర్ బాలు యాదవ్ కోరారు.బుధవారం మండల కేంద్రంలోని మీడియా సమవేశంలో బాలు యాదవ్ మాట్లాడుతూ..ఛత్రపతి శివాజి మహారాజ్ జయంతి పురస్క రించుకోని గ్రామ పెద్దలు, యువకులు, నాయకుల సమక్ష్యంలో ఛత్రపతి శివాజి మహారాజ్ ఏర్పాటు చేస్తున్నమని,ఛత్రపతి శివాజిమహారాజ్ భారత దేశ చరిత్రలో మహావీరుడు, సమర్థవంమైన పాలకుడు అని పేర్కొన్నారు. ప్రజలసంక్షేమం కోసం జీవితాంతం పోరాడిన శివాజి ధైర్యం. తలివితేటలు, వ్యూహత్మక నైపుణ్యం కలిగిన నాయకుడని తెలిపారు.మహిళల పట్ల గౌరవం చూపిన మహనుభావుడిగా ఆయన ప్రజలు ఎప్పటికి స్మరించుకుంటారని అన్నారు.ఈ ఛత్రపతి శివాజి మహారాజ్ విగ్రహవిష్కరణకు అయా గ్రామాలనుండి పెద్ద ఎత్తున్న పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



కట్టర్ హిందూ టైగర్ బాలు యాదవ్

# విజయవంతంగా వాలీబాల్ టోర్నమెంట్



బహుమతులు అందజేస్తున్న యూత్ అధ్యక్షులు సభ్యులు

**యాచారం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** క్రీడలు మానసిక ఉల్లాసం శారీరకదార్ఢ్యం పెంపొందిస్తూ యువత ప్రభుత్వ ఉద్యోగాలైన పోలీస్ శాఖలో విజయం సాధించడంలో ఉపయోగపడుతుందని జ్యోతి ఎడ్యుకేటెడ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు నూకం కృష్ణ (ఆమ్రోస్) తెలిపారు. మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని యాచారం మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామంలో జ్యోతి ఎడ్యుకేటెడ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని 48 జట్లు టోర్నమెంట్లో పాల్గొన్నారు. వందలాది మంది క్రీడాకారులు టోర్నమెంట్లో పాల్గొన్నారు. విజయవంతంగా సాగిన టోర్నమెంటును గ్రామస్తులు వివిధ గ్రామాల నుండి విచ్చేసి తిలకించారు. మొదటి బహుమతి పెద్దూరు, ద్వితీయ బహుమతి యాచారం, తృతీయ బహుమతి పడకల్ క్రీడాకారులు టోర్నమెంట్లో విజయం సాధించి బహుమతులను పొందారు. టోర్నమెంట్ కు సహకరించిన గ్రామస్తులకు గ్రామ పెద్దలకు క్రీడాకారులకు నూతన అధ్యక్షులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## నేటి నుండి కబడ్డీ పోటీలు!

**కొందుర్గు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ఈనెల 19వ తేదీ నుండి 20వ తేదీ వరకు ఛత్రపతి శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో 12వ ఓపెన్ టు ఆల్, మరియు రూరల్ విభాగాలకు కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజర్ లు తీ గలపల్లి శ్రీనివాస్,పెర్మల్ల యాదయ్య,పెద్దబాయి శేఖర్,తుప్పగూడం ప్రశాంత్రెడ్డి,మంగలి హరీష్, ముత్తామొల్ల యాదగిరి, గుంటి మల్లేష్, కూచరి ప్రశాంత్, మొదుసు రామస్వామి, కావలి శివకుమార్లు తెలిపారు.మండలంలోని అన్ని గ్రామాలలోని కబడ్డీ క్రీడాకారులు పాల్గొని పోటీలను విజయవంతం చేయాలని వారు కోరారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** అంకుశాపూర్ 33 కెవి, 33 కెవి రాంపల్లి విద్యుత్ ఫీడర్‌ల పరిధిలో డిసిడబ్ల్యు పనులు, కరెంట్ తీగల కింద చెట్లకొమ్మలు తొలగిస్తున్న కారణంగా గురువారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కల్గుతుందని ఘట్‌కేసర్ విద్యుత్ ఏఈ బి.యశ్వంత్‌కుమార్ తెలిపారు. 11 కెవి ఎన్ఎఫ్‌సీనగర్ ఫీడర్ పరిధిలోని ఎన్ఎఫ్‌సీనగర్‌లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, 11 కెవి బొక్కోనిగూడ ఏజీఎల్ ఫీడర్ పరిధిలోని బొక్కోనిగూడ, ఎదులాబాద్ వ్యవసాయ కనెక్షన్లకు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, 11 కెవి ఎన్ఎఫ్‌సీనగర్ (ఘట్‌కేసర్) ఫీడర్ పరిధిలోని అంబేద్కర్‌నగర్ కాలనీలో మధ్యాహ్నం 2 గంటల నుంచి 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని వినియోగదారులు, రైతులు గమనించి తమకు సహకరించాలని ఏఈ సూచించారు.



ఆర్అండ్‌బి ఈఈ శ్రీనివాస్‌మూర్తికి వినతిపత్రం అందజేస్తున్న మహిళలు

## ఆర్ఓబీ పనులు వేగంగా పూర్తి చేయాలని వినతి

**-ఆర్అండ్‌బి ఈఈ హామీతో దీక్ష ఉపసంహరణ**

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో నిర్మిస్తున్న రైల్వేవంతెన పనులు త్వరగా పూర్తి చేసి ప్రజల ఇబ్బందులు తీర్చాలని ఘట్‌కేసర్ మహిళలు బుధవారం వినతిపత్రం అందజేయగా మే 31లోగా పూర్తి చేస్తామని రోడ్లు భవనాలశాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్‌మూర్తి స్పష్టమైన హామీ ఇచ్చారని తెలిపారు. ఆర్ఓబి పనులు ఆలస్యం చేయడాన్ని నిరసిస్తూ బుధవారం నుంచి రిలేనిరాహారదీక్షలు చేపట్టాలని ఇడబ్ల్యు ఎస్‌కాలనీ మహిళలు సిద్ధం కాగా అధికారులు ఉపసంహరింప జేశారు. మేడిపల్లి ఏసీపీ బి.మోహన్‌కుమార్, ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ ఎం.బాలస్వామిలు దీక్ష నివారణకు గాను ఆర్అండ్‌బి ఈఈ శ్రీనివాస్‌మూర్తితో చర్చించి మహిళలకు సమాచారం ఇచ్చారు. ఈమేరకు ఇడబ్ల్యుఎస్‌కాలనీ మహిళలు హైదరాబాద్‌లలో ఆర్అండ్‌బి ఈఈ శ్రీనివాస్‌మూర్తిని కలిసి త్వరగా వంతెన పూర్తి చేయాలని వినతిపత్రం అందజేయగా కాంట్రాక్టర్‌తో మాట్లాడిన ఈఈ మే నెలాఖరు నాటికి వంతెన పూర్తి చేస్తామని అధికారికంగా స్పష్టమైన హామీ ఇచ్చారని దీనికి సహకరించిన పోలీసు, అధికారులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.


## పరిశుభ్రతకు ప్రాధాన్యతను ఇవ్వండి

**హైదరాబాద్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** గ్రేటర్ హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అది కారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు బుధవారం సచివాలయంలో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అధికారులు నగర పరిశుభ్రతపై ఇప్పటి వరకు తీసుకుంటున్న చర్యలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సిఎస్‌కు వివరించారు. ఈ సమావేశంలో పరిశుభ్రత, చెత్త సేకరణ విధానం, పరిశుభ్రతా చర్యలు, ప్రజా ఆరోగ్య పరిరక్షణపై తీసుకుంటున్న చర్యలను సిఎస్ సమగ్రంగా పరిశీలించారు. వివరాలన్నంటిని ఎప్పటికప్పుడు డాష్ బోర్డ్‌లో పొందుపరచాలని ఆదేశించారు. జిహెచ్ఎంసి పరిధిలో 4500 స్వచ్ఛ ఆటోలు ఇంటింటికి తిరిగి చెత్త సేకరిస్తున్నాయని, 2650 స్వయం సహాయక బృందాల సభ్యులు మొత్తం 18 వేల 557 మంది శానిటేషన్ విభాగంలో పనిచేస్తున్నారని జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్ తెలిపారు. నగర పరిధిలో రోజు వారిగా 7800 టన్నుల మేరకు చెత్త సేకరణ జరుగుతుందని అన్నారు. మున్సిపల్ విభాగం ప్రభుత్వంలో కీలకమని, ప్రజల అవసరాలకు తగినట్లుగా బాధ్యతలు నిర్వర్తించాలని, అధికారులు విధులలో నిరక్ష ్యల్లి వహిస్తే ఉపేక్షి ంచమన్నారు. రాష్ట్రంలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ మరింత సమర్థవంతంగా ఉండేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. చెత్త సేకరణ (డ్రై, వెట్ వేస్ట్), ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణ, మురుగునీటి శుద్ధి కేంద్రాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. నగరంలో పారిశుధ్య పనుల పురోగతిని పర్యవేక్షి ంచేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, సమయానుసారంగా నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు.

# మొదటి గ్రామసభలో మద్య నిషేధంపై ఏకగ్రీవ తీర్మానం



మొట్టమొదటి గ్రామసభ నిర్వహిస్తున్న స్థానిక సర్పంచ్ అరుణ బిచ్చయ్య.



గ్రామ పంచాయతి ఏకగ్రీవ తీర్మాన పత్రం.

**మోమిన్‌పేట్,ఫిబ్రవరి 18,ప్రభాతవార్త:** మోమిన్‌పేట్ మండల పరిధిలోని మొరంగపల్లి గ్రామ పంచాయతీ ఎన్నికైన నూతన పాలకవర్గం, గ్రామ సర్పంచ్ సాయమొళ్ల అరుణ బిచ్చయ్య అధ్యక్షతన గ్రామస్తులందరి సమక్షంలో గ్రామంలో పూర్తి మద్యపాన నిషేదంపై తీర్మాణం చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సాయమొళ్ల అరుణ బిచ్చయ్య మాట్లాడుతూ గ్రామస్తులందరి సహకారంతో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడం జరుగుతుందని తెలిపారు. అలాగే గ్రామంలోని యువత, కూలీలు, సామాన్య ప్రజల ఆరోగ్యాన్ని ఆర్థిక పరిస్థితుల్లోను దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి దిశగా అడుగులు వేయాలని, లేనిచో మధ్యతరగతి కుటుంబాలు వీధిన పడకుండా ఉండాలంటే పూర్తి మధ్యపాన నిషేదం ఎంతైనా అవసరమని వారు పేర్కొన్నారు. గ్రామంలో ఎవరైనా మధ్యం విక్రయించినట్లైతేవారికి ముప్పై వేల (30,000) రూపాయల జరిమానతో పాటు తగిన శిక్ష విధించడం జరుగుతుందని అలాగే మధ్యం కొనుగోలు చేసిన వారికి ఐదు వేల (5,000) రూపాయల జరిమాన విధించడం జరుగుతుందని ఏకగ్రీవంగా తీర్వానించడం జరిగింది. ఇట్టి తీర్మాణానికి గ్రామ మహిళలు పెద్ద ఎత్తున మద్దతు తెలిపారు. చట్ట విరుద్దంగా మధ్యం విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత ఎక్సైజ్ మరియు పోలీస్ అధికారులకు ఈ తీర్మాణాన్ని సమర్పించడం జరుగుతుందని తెలిపారు. స్థానిక ఉపసర్పంచ్ పన్నాల బాల్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామం అభివృద్ధి జరగాలంటే ప్రతి ఒక్కరూ మధ్యపాన వ్యసనాలకు భానిసలు కాకుండా ఉండి ఎవరి పనులు వారు చేసుకొని కలిసిమెలిసి జీవనోపాధి కొరకు అడుగులు వేస్తే గ్రామాభివృద్ధి చెందడం జరుగుతుందని సభలో ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, మహిళలు, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్, పంచాయతి కార్యదర్శి అరుణ, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు శివాజీ జయంతి

### రక్తదాన శిబిరం

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ డివిజన్ ఎన్ఎఫ్‌సీనగర్ చౌరస్తాలో గురు వారం చత్రపతి శివాజీ జయంతి నిర్వహిస్తున్నట్లు బిజెపి మున్సిపల్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి తెలిపారు.

ఎన్ఎఫ్‌సీనగర్ చౌర స్తాలో శివాజీ జయంతి సందర్భంగా ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు క్యాన్సర్, తలసేమియా వ్యాధిగ్ర స్తుల కోసం మెగా రక్తదాన శిభిరం ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. రక్తదానం మరో ముగ్గురు ప్రాణా లను కాపాడుతుందని యువకులు పాల్గొని రక్తదానం చేయాలని మహిపాల్‌రెడ్డి కోరారు.

## పోలీస్ గేమ్స్ టెక్నికల్ అఫీషియల్ రెఫ్రీగా దుర్గా సతీష్

**మేడ్చల్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** 4వ తెలంగాణ పోలీస్ గేమ్స్, స్పోర్ట్ మీట్ 2026 కి టెక్నికల్ అఫీషియల్ రెఫ్రీగా మేడ్చల్ నివాసి మార్షల్ ఆర్ట్స్ కోచ్ డి దుర్గా సతీష్ నియమితుడయ్యాడు.

నగరంలోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో పోలీస్ గేమ్స్ (పెంచాక్ సిలాట్) నేడు జరుగునున్నాయి. మేడ్చల్ వాస్తవ్యుడు టెక్నికల్ అఫీషియల్ రెఫ్రీగా ఎంపిక కావడంతో స్థాని కులు ఆయనను అభినందించారు.

# విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, ఆహారం పంపిణీ



సిజిసిలో విద్యార్థులకు నోట్‌పుస్తకాలు పంపిణీ చేస్తున్న మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, బిర్యానీ భోజనం పంపిణీ చేశారు. మేడ్చల్ మాజీ శాసనసభ్యులు మలిపెద్ది జన్మదినం సందర్భంగా ఘట్‌కేసర్ డివిజన్ పరిధిలోని చైల్డ్‌గైడెన్స్ సెంటర్ (సిజిసి)లో మానసిక, శారీరక వికలాంగ, అనాథ పిల్లలకు నోట్‌పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. అనంతరం పావని యాదవ్ కేక్ కట్ చేసి పిల్లలకు తినిపించి చికెన్ బిర్యానీతో మధ్యాహ్న భోజనం అందించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని ఆయన నివాసంలలో కలుసుకొని శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సుధీర్‌రెడ్డి సూచన మేరకు పావనియాదవ్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం నోట్ పుస్తకాలను తీసుకువచ్చి ఆయనకు అందజేశారు. ఈకార్యక్రమంలో డిసిసి కార్యదర్శి ఉల్లి అంజనేయులు, మాజీ వార్డుసభ్యులు వి.బి.వెంకటనారాయణ, నాయకులు అబ్దుల్‌ఖయ్యూమ్, బొక్క సత్తిరెడ్డి, ఎం.ఎ.ఫారూఖ్, మొత్కుపల్లి శ్రీనివాస్, బొక్క ప్రభాకర్‌రెడ్డి, రూబిన్‌బాబు, వాజీద్, బొక్క సంజీవరెడ్డి, రఫీయుద్దీన్, సల్మాన్‌రాజు, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE I ADDL JUNIOR CIVIL JUDGE CUM JFCM MAHBOOB NAGAR DISTRICT AT: JADCHERLA
I.A No. 214 of 2023 in I.A No. 88 of 2022 in OS. No 277 of 2022
Between: R. Anil Kumar ...Petitioner/Petitioner/Plaintiff
And
Mohd. Ameeruddin and others ...Respondents/Respondents/Defendants
To,
Sri. Y. BHASKAR REDDY S/O Y. RAMAKOTI REDDY Aged about: 41 Yrs Occ: Business R/o H.No 3-100, Kakunoor Village, Keshampet Mandal, Ranga Reddy District (Respondent No. 8)
NOTICE
Please take Notice that, the Plaintiff named above has filed the above suit for Declaration & Possession against you. The Summons sent to you were returned un-served. The above matter is posted on 27-02-2026 before the Hon'ble court at 10.30 AM for your appearance.
Therefore, you are hereby informed to appear before the Hon'ble court on the above-mentioned date & time either in person or through an advocate, failing which the matter will be heard and decided in your absence.
"By order of the court"
M/s TEKULA MAHESHWAR RAO ADVOCATES
# Flat No. 102, Alekhya Residency, H. No. 10-4-35/3, Humayun Nagar, Hyderabad-500028, Telangana
Mob: 9246288929
COUNSEL FOR THE PLAINTIFF

IN THE COURT OF THE HON'BLE I ADDL JUNIOR CIVIL JUDGE CUM JFCM MAHBOOB NAGAR DISTRICT AT: JADCHERLA
I.A No. 215 of 2023 in I.A No. 89 of 2022 in OS. No 278 of 2022
Between: R. Anil Kumar ...Petitioner/Petitioner/Plaintiff
And
Mohd. Ameeruddin and others ...Respondents/Respondents/Defendants
To,
Sri. Y. BHASKAR REDDY S/O Y. RAMAKOTI REDDY Aged about: 41 Yrs Occ: Business R/o H.No 3-100, Kakunoor Village, Keshampet Mandal, Ranga Reddy District (Respondent No. 8)
NOTICE
Please take Notice that, the Plaintiff named above has filed the above suit for Declaration & Possession against you. The Summons sent to you were returned un-served. The above matter is posted on 27-02-2026 before the Hon'ble court at 10.30 AM for your appearance.
Therefore, you are hereby informed to appear before the Hon'ble court on the above-mentioned date & time either in person or through an advocate, failing which the matter will be heard and decided in your absence.
"By order of the court"
M/s TEKULA MAHESHWAR RAO ADVOCATES
# Flat No. 102, Alekhya Residency, H. No. 10-4-35/3, Humayun Nagar, Hyderabad-500028, Telangana
Mob: 9246288929
COUNSEL FOR THE PLAINTIFF

IN THE COURT OF THE HON'BLE I ADDL JUNIOR CIVIL JUDGE CUM JFCM MAHBOOB NAGAR DISTRICT AT: JADCHERLA
I.A No. 216 of 2023 in I.A No. 90 of 2022 in OS. No 279 of 2022
Between: R. Anil Kumar ...Petitioner/Petitioner/Plaintiff
And
Mohd. Ameeruddin and others ...Respondents/Respondents/Defendants
To,
Sri. Y. BHASKAR REDDY S/O Y. RAMAKOTI REDDY Aged about: 41 Yrs Occ: Business R/o H.No 3-100, Kakunoor Village, Keshampet Mandal, Ranga Reddy District (Respondent No. 8)
NOTICE
Please take Notice that, the Plaintiff named above has filed the above suit for Declaration & Possession against you. The Summons sent to you were returned un-served. The above matter is posted on 27-02-2026 before the Hon'ble court at 10.30 AM for your appearance.
Therefore, you are hereby informed to appear before the Hon'ble court on the above-mentioned date & time either in person or through an advocate, failing which the matter will be heard and decided in your absence.
"By order of the court"
M/s TEKULA MAHESHWAR RAO ADVOCATES
# Flat No. 102, Alekhya Residency, H. No. 10-4-35/3, Humayun Nagar, Hyderabad-500028, Telangana
Mob: 9246288929
COUNSEL FOR THE PLAINTIFF

IN THE COURT OF THE HON'BLE I ADDL JUNIOR CIVIL JUDGE CUM JFCM MAHBOOB NAGAR DISTRICT AT: JADCHERLA
I.A No. 217 of 2023 in I.A No. 91 of 2022 in OS. No 280 of 2022
Between: R. Anil Kumar ...Petitioner/Petitioner/Plaintiff
And
Mohd. Ameeruddin and others ...Respondents/Respondents/Defendants
To, Sri. Y. BHASKAR REDDY S/O Y. RAMAKOTI REDDY Aged about: 41 Yrs Occ: Business R/o H.No 3-100, Kakunoor Village, Keshampet Mandal, Ranga Reddy District (Respondent No. 8)
NOTICE
Please take Notice that, the Plaintiff named above has filed the above suit for Declaration & Possession against you. The Summons sent to you were returned un-served. The above matter is posted on 27-02-2026 before the Hon'ble court at 10.30 AM for your appearance.
Therefore, you are hereby informed to appear before the Hon'ble court on the above-mentioned date & time either in person or through an advocate, failing which the matter will be heard and decided in your absence.
"By order of the court"
M/s TEKULA MAHESHWAR RAO ADVOCATES
# Flat No. 102, Alekhya Residency, H. No. 10-4-35/3, Humayun Nagar, Hyderabad-500028, Telangana
Mob: 9246288929
COUNSEL FOR THE PLAINTIFF

IN THE COURT OF THE HON'BLE I ADDL JUNIOR CIVIL JUDGE CUM JFCM MAHBOOB NAGAR DISTRICT AT: JADCHERLA
I.A No. 218 of 2023 in I.A No. 92 of 2022 in OS. No 281 of 2022
Between: R. Anil Kumar ...Petitioner/Petitioner/Plaintiff
And
Mohd. Ameeruddin and others ...Respondents/Respondents/Defendants
To,
Sri. Y. BHASKAR REDDY S/O Y. RAMAKOTI REDDY Aged about: 41 Yrs Occ: Business R/o H.No 3-100, Kakunoor Village, Keshampet Mandal, Ranga Reddy District (Respondent No. 8)
NOTICE
Please take Notice that, the Plaintiff named above has filed the above suit for Declaration & Possession against you. The Summons sent to you were returned un-served. The above matter is posted on 27-02-2026 before the Hon'ble court at 10.30 AM for your appearance.
Therefore, you are hereby informed to appear before the Hon'ble court on the above-mentioned date & time either in person or through an advocate, failing which the matter will be heard and decided in your absence.
"By order of the court"
M/s TEKULA MAHESHWAR RAO ADVOCATES
# Flat No. 102, Alekhya Residency, H. No. 10-4-35/3, Humayun Nagar, Hyderabad-500028, Telangana
Mob: 9246288929
COUNSEL FOR THE PLAINTIFF

IN THE COURT OF THE HON'BLE I ADDL JUNIOR CIVIL JUDGE CUM JFCM MAHBOOB NAGAR DISTRICT AT: JADCHERLA
I.A No. 219 of 2023 in I.A No. 93 of 2022 in OS. No 282 of 2022
Between: R. Anil Kumar ...Petitioner/Petitioner/Plaintiff
And
Mohd. Ameeruddin and others ...Respondents/Respondents/Defendants
To,
Sri. Y. BHASKAR REDDY S/O Y. RAMAKOTI REDDY Aged about: 41 Yrs Occ: Business R/o H.No 3-100, Kakunoor Village, Keshampet Mandal, Ranga Reddy District (Respondent No. 8)
NOTICE
Please take Notice that, the Plaintiff named above has filed the above suit for Declaration & Possession against you. The Summons sent to you were returned un-served. The above matter is posted on 27-02-2026 before the Hon'ble court at 10.30 AM for your appearance.
Therefore, you are hereby informed to appear before the Hon'ble court on the above-mentioned date & time either in person or through an advocate, failing which the matter will be heard and decided in your absence.
"By order of the court"
M/s TEKULA MAHESHWAR RAO ADVOCATES
# Flat No. 102, Alekhya Residency, H. No. 10-4-35/3, Humayun Nagar, Hyderabad-500028, Telangana
Mob: 9246288929
COUNSEL FOR THE PLAINTIFF

IN THE COURT OF THE HON'BLE I ADDL JUNIOR CIVIL JUDGE CUM JFCM MAHBOOB NAGAR DISTRICT AT: JADCHERLA
I.A No. 220 of 2023 in I.A No. 94 of 2022 in OS. No 283 of 2022
Between: R. Anil Kumar ...Petitioner/Petitioner/Plaintiff
And
Mohd. Ameeruddin and others ...Respondents/Respondents/Defendants
To,
Sri. Y. BHASKAR REDDY S/O Y. RAMAKOTI REDDY Aged about: 41 Yrs Occ: Business R/o H.No 3-100, Kakunoor Village, Keshampet Mandal, Ranga Reddy District (Respondent No. 8)
NOTICE
Please take Notice that, the Plaintiff named above has filed the above suit for Declaration & Possession against you. The Summons sent to you were returned un-served. The above matter is posted on 27-02-2026 before the Hon'ble court at 10.30 AM for your appearance.
Therefore, you are hereby informed to appear before the Hon'ble court on the above-mentioned date & time either in person or through an advocate, failing which the matter will be heard and decided in your absence.
"By order of the court"
M/s TEKULA MAHESHWAR RAO ADVOCATES
# Flat No. 102, Alekhya Residency, H. No. 10-4-35/3, Humayun Nagar, Hyderabad-500028, Telangana
Mob: 9246288929
COUNSEL FOR THE PLAINTIFF



ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ అధికారులు

## పోషకాల సమతుల్యతను పాటించాలి

**జిల్లెడు చౌదరిగూడ,ఫిబ్రవరి 18,(ప్రభాతవార్త):** రైతులు పోషక సమతూల్యగలను పాటించాలని మండల వ్యవసాయ అధికారి రాజేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రకృతి వ్యవసాయంలో భాగంగా జిల్లేడు చౌదరిగూడ మండలంలో పద్మారం గ్రామంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ పద్మారం గ్రామంలో 125 మంది రైతులు ప్రకృతి వ్యవసాయం కింద ఎంపిక చేసినట్లు తెలిపారు. వీరిలో రిసోర్స్ పర్సన్‌గా మనోహరచారిని ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. ప్రకృతివ్యవసాయానికి అవసరమైన ముడిపదార్థాలు సహజంగా లభించే ఘనామృతం, జీవామృతం లాంటివి పంపిణీ చేయడం జరుగుతుందని పెర్కొన్నారు. అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా 125 మంది రైతుల దగ్గర మట్టి నమూనాలు సేకరించి భూసార పరీక్ష కేంద్రం రాంజేంద్రనగర్‌కి పంపించినట్లు తెలిఎపారు. వచ్చిన పలితాలను బట్టి వారికి భూసార పరీక్ష పలితాల కార్డ్‌ను ఇవ్వనున్నట్లు పెర్కొన్నారు. భూమిలో ఏయే పోషకాల లోపాలున్నాయే వాటి సమతుల్యతలను పాటిస్తే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. విరివిగా వాడుతున్న రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి ప్రకృతిలో సహజంగా లభించే సహజ వనరులను ఉపయోగించి ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మోహన చారి, ఉప సర్పంచ్ గాడ్దాల కృష్ణయ్య ,ఎల్కగూడ సర్పంచ్ చాకలి బందయ్య , చినగాని నర్సింలు,మనోహర చారి వ్యవసాయ విస్తరణ అధికారి గౌరి ప్రియ గ్రామ రైతులు పాల్గొన్నారు.



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్

## వార్డు సభ్యులకు రెండవ రోజు శిక్షణ

**జిల్లెడు చౌదరిగూడ,ఫిబ్రవరి 18,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన వార్డుసభ్యులకు బుధవారం రెండవ రోజు శిక్షణ కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని రైతువేదికలో నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపిడిఓ ప్రవీణ కుమార్ వార్డు సభ్యులకు పలు సూచనలు చేశారు. ఆదర్శగ్రామం, ఘన, ద్రవ వ్యర్థాలపై అవగాహన, పంచాయతీ కార్యదర్శి విధులు బాధ్యతలు,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. వార్డు సభ్యులు గ్రామాల్లో చురుకుగ పని చేసి గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ హనుమంత్ రెడ్డి, మాస్టర్ ట్రేనార్స్ శ్రవణ్ కుమార్ మహేష్, రమాదేవి, పంచాయతీ కార్యదర్శులు వార్డు సభ్యులు పాల్గొన్నారు.



పుస్తెమెట్టేలు అందజేస్తున్న యువమిత్రులు

## పేద యువతి వివాహానికి సాయం

**పుస్తె మెట్టెలు అందించిన యువమిత్రులు**

**చౌడపూర్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** పేద కుటుంబాలకు చెందిన యువతుల వివాహానికి తమవంతు సహకారం అందిస్తున్న హైదరాబాద్‌లోని బోరబండలో నివసిస్తున్న యువమిత్రులు పేదవారికి అండగా నిలవాలనే సంకల్పంతో, బుధవారం చౌడపూర్ మండల పరిధిలోని మందిపాల్ గ్రామానికి కె.చంద్రయ్య మేన కోడలి వివాహం సందర్బంగా పుస్తెమెట్టెలు,చీర కానుకగా అందించారు...యువమిత్రులు సచిన్,నాగేందర్,సాయికృష్ణ, రాహుల్,రవి ,మహేష్ ,నరసింహలు కలిసి యువతి కుటుంబసభ్యులకు అందించారు.ఎవరికైనా సహాకారం కావాలంటే వారిని సంప్రదించొచ్చు అని తెలిపారు.

**నంది వనపర్తి విద్యుత్ సబ్‌స్టేషన్‌లో**


## విద్యుత్ అంతరాయం

**యాచారం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** యాచారం మండల పరిధిలోని నంది వనపర్తి విద్యుత్ సబ్‌స్టేషన్‌పరిధిలో సరఫరా అంతరాయం ఉంటుందని ఏఈ సుధీర్‌కుమార్ తెలిపారు. బుధవారం ఏఈ సుధీర్‌కుమార్ ప్రకటన తెలుపుతూ విద్యుత్ మరమ్మతుల కారణంగా నంది వనపర్తి పిడర్ పరిధిలో ఉన్న బొల్లి గుట్ట తండా, నస్దిక్ సింగారం, అయ్యవారి గూడ గ్రామాలలో విద్యుత్ సరఫరా మరమ్మతుల కారణంగా ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు అంతరాయం ఉంటుందని అన్నారు. రైతులు, చిరు వ్యాపారులు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసుకోవాలని సూచన చేశారు.

## గట్టు ఇప్పలపల్లిలో 11కెవి ఫెడర్

**ప్రారంభించిన ఎమ్మెల్యే**

**తలకొండపల్లి, ఫిబ్రవరి 18,ప్రభాత వార్త:** తలకొండపల్లి మండల పరిధిలోని గట్టు ఇప్పలపల్లి గ్రామంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి బుధ వారంనాడు గ్రామములో నూతనంగా 11 కెవి ఫీడర్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఇబ్బంది ఉండటంతో ఫీడర్ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు,అమంగల్ మార్కెట్ కమిటీ చైర్మెన్ గీత నరసింహ, కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకులు రేణురెడ్డి,డేవిడ్, మరియు ప్రజాప్రతినిధులు మరియు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు విద్యుత్ అధికారులు మరియు పరిసర గ్రామాల రైతులు పాల్గొన్నారు.



విద్యుత్ ఫీడర్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

# నయనానందకరం పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం,రథోత్సవం



రథోత్సవంలో పాల్గొన్న పలువురు నేతలు,చిన్నారులు

**కేశంపేట, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** కొంగుబంగారం,కోరిన వెంటనే కోరికలను తీర్చి కాకునూర్ గ్రామ ప్రజలకు ఆరాధ్య దైవం స్వయంభుగా వెలసిన మహా లింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం మహాలింగేశ్వర స్వామి రథోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. తిరొక్క పూలతో, విద్యుత్ దీపాలతో అలంకరించిన రథంపై స్వామివారు కొలువై భక్తులకు దర్శనమిచ్చాడు. ఈ వేడుకల్లో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. కళాకారులు అలరించే నృత్య విన్యాసాలు, వేషధారణతో ఉన్న కళాకారులు అలరిస్తున్న నృత్యలకు చూపరులు మంత్ర ముద్ధులయ్యారు . కళాకారుల నృత్యాలు చూసేందుకు, కాకునూర్ గ్రామప్రజలతోపాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. పురవీధులగుండా సాగుతున్న రథోత్సవ శోభాయాత్రలో భక్తులు మహాలింగేశ్వర శంభో శంకర అంటూ నినాదాలు చేస్తూ ఉల్లాసంగా ఉత్సాహంగా స్వామికి నిండుకుండలో తెచ్చిన నీటిని రథోత్సవం ముందు పోస్తూ నారికేళాన్ని సమర్పిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. వందల సంఖ్యలో ఇతర గ్రామాల నుండి వచ్చిన భక్తులతో పిల్లాపాపలతో గ్రామంలో ఎక్కడ చూసినా పండగ వాతావరణం నెలకొంది . ఈ సందర్భంగా ఆలయ చైర్మన్, ఎదిరి మల్లేష్, ఆలయ ప్రధాన అర్చకులు మహాలింగం, కుమారస్వామి మాట్లాడుతూ మన ఊరి గ్రామస్తులు అందరూ ఐకమత్యంగా ఉండి భక్తిశ్రద్ధలతో ఈ ఉత్సవాన్ని నిర్వహించుకోవడం మన గ్రామానికి ఎంతో శుభం కలుగుతుందని అన్నారు. ఆలయ చైర్మన్ ఎదిరి మల్లేష్, ఆలయ ప్రధాన అర్చకులు, మహా లింగం, కుమారస్వామి, గ్రామ నాయకులు తైద పర్వతాలు, పంది లింగం, కోదూరు రాములు, కోదూరు నర్సింలు, చెట్టేమోని బాలరాజ్, గోపని భీమయ్య, జట్టూరి నరేందర్ రెడ్డి, మోటే శ్రీనివాస్, తైద అజయ్, డోల్ రాజు, సొంటె చెన్నయ్య, గ్రామస్తులు, నాయకులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

**కంకల్‌లో అంగరంగ వైభవంగా**

## పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం

**పూడూరు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** పూడూరు మండలం పరిధిలోని కంకల్ గ్రామంలో వెలసిన శ్రీ వీరబద్రేశ్వరస్వామి దేవాలయంలో బుధవారం పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది.ఈ సందర్భంగా బాజాభజంత్రీల మధ్య వేదపండితులు మంత్రోత్సరణలతో ఆదిదంపతుల కళ్యాణం ఘనంగా నిర్వహించారు.మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు.మంగళవారం రాత్రి ఆలయం ఆవరణలో గ్రామానికి చెందిన కళాకారులు వీరభద్రవిజయం వీధినాటకాన్ని ప్రదర్శించారు.పూడూరు మండల పరిషత్తు మాజీ అధ్యక్షుడు పూడుగుర్తి మల్లేశం,గ్రామ సర్పంచ్ వీరేశం,మండల పరిషత్తు మాజీ కో-ఆప్షన్ సభ్యులు అన్వర్,వివిధ పార్టీల నాయకులు నీరటి నర్సింలు,బాలయ్య,వినోద్‌రెడ్డి,బి నర్సింలు,ఎం రవిందర్ తదితరులు ఆలయంలో ప్రత్యేకపూజలు చేశారు.ఆలయంలో రాత్రి సమయంలో కంకల్, పూడుగుర్తి, కడ్మూరు,పెద్ద ఉమ్మెంతాల్,సిరిగాయపల్లి, చింతల్‌పల్లి, మంచన్‌పల్లి,పూలపల్లి తదితర గ్రామాల భజన బృంధాలు పాల్గొని శ్రీ రాకంచెర్ల వెంకటదాసులవారి సంకీర్తనలు ఆలాపించారు.దీంతో గ్రామంఅంతా శివనామ స్మరణతో మార్మోగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ఆలయ కమిటీ అద్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు చేపట్టగా,పూజారి కుమారస్వామి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

# భజన పోటీలల్లో గెలుపొందినవారికి ప్రోత్సాహక ,బహుమతులు అందజేత

**-మనకు ఉన్నంతలో సహాయం చేయడం ఎంతో ఆనందదాయకం**

**కేశంపేట, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** జన్మనిచ్చిన తల్లిదండ్రులపై సేవ చేయడం ఇతరులకు మనతో ఉన్నంతలో సహాయం చేయడం ఎంతో ఆనందదాయకమని అందులోనే సంతృప్తి ఉంటుందని దేవ శ్రీనివాసులు గౌడ్ అన్నారు. కేశంపేట మండల పరిధిలోని కాకునూర్ గ్రామ సమీపంలో స్వయంభుగా వెలసిన శ్రీ శ్రీ మహాలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు గత నాలుగు రోజులపాటు కన్నుల పండుగగా ఎంతో వైభవంగా నిర్వహిస్తున్నారు. మంగళవారం రాత్రి ఆలయ ప్రాంగణంలో వచ్చిన పోటీలను నిర్వహించారు భజన పోటీలో పాల్గొనేందుకు ఉమ్మడి పాలమూరు రంగారెడ్డి జిల్లా నుండి కళాకారులు భజన భజన మండలి సభ్యులు పాల్గొని భక్తిశ్రద్ధలతో తమ కళాపోషణతో పోటాపోటీగా తమ కలలను నిరూపించుకున్నారు. పోటీలలో ప్రథమ బహుమతి గెలుపొందిన భక్త బృందం శ్రీ వీరభద్ర భజన మండలి వనపర్తి జిల్లా మందాపూర్ 15 వేల 116 రూపాయలు. 2. వాణి భజన మండలి పొందూరు 11,116 రూపాయలు.3. శ్రీ వీరాంజనేయ భజన మండలి నవాబుపేట మండలం గురుకుంట 9,116 రూపాయలు.4. చెన్నకేశవ భజన మండలి జడ్చర్ల మండలం గంగాపూర్ 7000 వేల 116 రూపాయలు.5. శ్రీ మాత ఈదమ్మ తల్లి మిర్చేల్ మండల కేంద్రం 50116 రూపాయలు.6. శ్రీ లక్షీ ్మ అనంత పద్మనాభ స్వామి భజన మండలి నవాబ్ పేట మండలం తీగలపల్లి 40116 రూపాయలు.7. శ్రీ వీరభద్ర స్వామి భజన మండలి వనపర్తి 30116.8. శ్రీమాతా రామాంజనేయ భజన మండలి మిడ్జిల్ మండలం వల్లబ్రావ్ పల్లి 20116 రూపాయలు. ప్రోత్సాహ బహుమతులుగా నలుగురికి 6,116, 4116, 2116,1116 రూపాయలు. ఉత్తమ గానం 516 ఉత్తమ తబలా 516 ఉత్తమ హార్మోని 516 కళాకారులకు గ్రామానికి చెందిన కీర్తిశేషులు దేవ లక్ష్మమ్మ వెంకటయ్య గార్ల జ్ఞాపకార్థం వారి కుమారుడైన దేవ శ్రీనివాసులు గౌడ్, కళాకారులను శాలువాతో సన్మానిస్తూ మెమొంటోల్ల తోపాటు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఎదురె మల్లేష్ కాంగ్రెస్ నాయకులు కోదూరు రాములు, కోదూరు నర్సింలు, జట్టూరి నరేందర్ రెడ్డి, గోపని భీమయ్య, శివశంకర్, మరియు భజన మండలి సభ్యులు తదితరులు



భజన పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తున్న దృశ్యం

## నేటి యువతకు ఆదర్శప్రాయుడు పాప కంటి శేఖర్

**కేశంపేట, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** తెలంగాణ మలిదశ ఉద్యమంలో తన కళాపోషణ, పాటల రూపంలో ఉద్యమకారు లను చైతన్యపరిచిన గాయకుడు, నేటి యువతకు ఆదర్శ ప్రాయుడు,పాప కంటిశేఖర్ అని. నేటి యువత శేఖర్‌ను ఆదర్శంగా తీసుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ నాయకులు బిస కరుణాకర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో పాప కంటి శేఖర్ 11వ వర్ధంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మలిదశ ఉద్య మంలో కీలక పాత్ర పోషించిన ప్రజా కళాకారుడు తెలంగాణ కళామతల్లి ముద్దుబిడ్డ పాప కంటి శేఖర్ మన మధ్య లేకపోవడం బాధాకరం అన్నారు.తెలంగాణ సాధన కోసం అహర్నిశలు శ్రమించిన పాపకంటి శేఖర్ త్యాగస్ఫూర్తి, ఉద్యమ నిబద్ధత యువతకు మార్గదర్శకమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించడం ప్రతి తెలంగాణవాసి బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు బొజ్జం సంతోషం శ్రీశైలం, అఖిల్ రెడ్డి, నరేందర్ రెడ్డి,మాజీ సర్పంచులు వెంకట్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, నాయకులు రావుల పెంటయ్య , తుమ్మల గోపాల్, గ్యార సురేష్, హరీశ్వర్ రెడ్డి, రాజు నాయక్, వెంకటయ్య, గోపాల్, శేఖర్, శ్రీకాంత్ రెడ్డి,పాప కంటి శేఖర్ తమ్ముడు. పాపగంటి కృష్ణ వివిధ గ్రామాల చెందిన నాయకులు పాల్గొన్నారు.



ఉద్యమకారుడు కంటి శేఖర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



గ్రామస్తులకు వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

**సంగెం గ్రామంలో ...**

## విజయవంతమైన ఉచిత కంటి వైద్య శిబిరం

**కేశంపేట ,ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** కేశంపేట మండల పరిధిలోని సంగెం గ్రామంలో సర్పంచ్ డాన్నోజు వేణుగోపాల్ చారి ఆధ్వర్యంలో ఎల్.వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి సహకారంతో గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు ప్రత్యేకంగా వృద్ధుల కోసం ఏర్పాటు చేశారు.ఈ శిబిరంలో గ్రామంలోని వృద్ధులు,మహిళలు,పురుషులు ఉత్సాహంగా పాల్గొని వైద్య సేవలు పొందారు.చాలా కాలంగా కంటి సమస్యలతో బాధపడుతున్న గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు.గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని,ఎల్. వి. ప్రసాద్ కంటి ఆసుపత్రి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడిందని సర్పంచ్ అన్నారు.మొత్తం 64 మందికి స్క్రీనింగ్ చేయగా, అందులో 18 మందికి సర్జరీ అవసరం ఉండగా, 40 మందికి అద్దాలు అవసరం ఉందని తెలిపారు. నలుగురికి సాధారణ పరీక్షలు నిర్వహించారు అన్నారు.ఈ శిబిరాన్ని ఎల్వి ప్రసాద్ ఇన్స్టిట్యూట్ కొత్తూరు సెంటర్ వివాహకులు వంశీ,కవిత,కొత్తూరు స్టాఫ్ ఆధ్వర్యంలో విజయవంతం చేయడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎన్. మురళీందర్ రెడ్డి, కుమ్మరి రాంచంద్రయ్య, ఉపసర్పంచ్ షకీల్, వార్డు సభ్యులు సయ్యద్ సలీమ్, బ్యాగరి యాదమ్మ, బుర్ర పుండరికం, పురుషోత్తం తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఉపాధి పనులు ప్రారంభించిన సర్పంచ్

**తలకొండ పల్లి, ఫిబ్రవరి18,ప్రభాత వార్త:** తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామపంచాయితీలోనీ సంగాయపల్లి గ్రామంలో ఉపాధిహామీ పథకంలో ఫీడర్ ఛానల్ వర్క్‌పనులను గ్రామ సర్పంచ్ నిర్మల శ్రీశైలంయాదవ్‌లు ప్రారంభించడం జరిగింది. ముఖ్య అతిథులు గౌరవ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ ఉపాధి పనులు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమములో ఉప సర్పంచ్ సప్పిడి ఆంజనేయులు గారు, వార్డ్ మెంబర్లు నరేష్, రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ నరసింహ, యువ నాయకులు పబ్బ సంపత్, చిల్కం శేఖర్, రమేష్, సాయి,ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొనడం జరిగింది.



ఉపాధి పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్

## పేదింటి నిర్మాణానికి సిమెంట్ అందజేసిన బిజెపి నాయకుడు ఎండి ఆరీఫ్..

**తలకొండపల్లి, ఫిబ్రవరి 18,ప్రభాత వార్త:** తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామానికి చెందిన పోషమని కృష్ణయ్య ఇంటి నిర్మాణానికి సిమెంటు అందజేసిన బిజెపి నాయకుడు ఎండి ఆరీఫ్... ఈ సందర్భంగా పోషమోని కృష్ణయ్య మాట్లాడుతూ నా ఇంటి నిర్మాణానికి సిమెంట్ బ్యాగులు అందజేసిన ..ఎండి ఆరీఫ్.. కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్య క్రమంలో బిజెపి సీనియర్ నాయకుడు రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు సూరెడి శ్రీనివాస్ రెడ్డి. బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేఖర్ రెడ్డి మహమ్మద్ కుద్బుధిన్ పాల్గొన్నారు.



సిమెంట్ అందజేస్తున్న బి జె పి నాయకుడు అరీఫ్

## నిర్దవెళ్లి ఫ్లీడర్ పరిధిలో మరమ్మత్తుల కారణంగా తాత్కాలికగా విద్యుత్ నిలిపివేత

**కేశంపేట, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** కేశంపేట మండల పరిధిలోని నిర్దవెళ్లి 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లో నేడు గురువారం తాత్కాలిక మరమ్మత్తుల కారణంగా విద్యుత్తు నిలిపివేలనట్లు ఏఈ కేశంపేట తెలిపారు. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల 30 నిమిషాల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది. ఈ సబ్‌స్టేషన్‌పరిధిలోని గ్రామాల ప్రజలు, రైతులు, వ్యాపారులు ముందుగానే అవసరమైన ఏర్పాట్లు చేసు కోవాలని సూచించారు. విద్యుత్ వ్యవస్థను మెరుగుపరచడం, భవిష్యత్తులో అంతరాయాలు నివారించేందుకు ఈ పనులు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. పనులు పూర్తయిన వెంటనే విద్యుత్ సరఫరా పునరుద్ధరించబడుతుందని పేర్కొన్నారు. అందువల్ల వినియోగదారులు సహకరించాలని ఏఈ ఒక ప్రకటనలో తెలిపారు.

## పంటల నమోదుకు వాలెంటీర్ కోసం దరఖాస్తు చేసుకోవాలి

**మేడ్చల్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పంటల నమోదు చేయడానికి గ్రామ వాలెంటీర్‌కు దరఖాస్తు చేసుకోవాలని మేడ్చల్ మండల వ్యవసాయ అధికారి మాధవరెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామాల్లో వ్యవసాయ భూముల్లో పండిస్తున్న యాసంగి పంటను ఖచ్చితంగా నమోదు చేయడానికి గాను గ్రామా నికి ఒక వాలెంటీర్ చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా నియమించడానికి ప్రభుత్వ ఆదేశాల మేరకు వ్యవసాయ శాఖ నిర్ణయించిందని తెలిపారు. పదో తరగతి నుండి డిగ్రీ వరకు చదివి గ్రామ భూములపై అవగాహన వారికి ప్రాధాన్యం ఉంటుందన్నారు. ఒక్కో ఫోటోకు రూ 7 నుండి రూ 10 ల వరకు చెల్లిస్తామని, 45 రోజుల యాసంగి సీజన్‌లో సుమారు 2 వేల ఫోటోల వరకు అప్‌లోడ్ చేయవచ్చని పేర్కొన్నారు. మేడ్చల్ మండలంలోని ప్రతి గ్రామంలో అర్హత కలిగి, ఆసక్తి ఉన్న వారు విద్యార్హత సర్టిఫికెట్లతో మండల వ్యవసాయ అధికారిని సంప్రదించాలని కోరారు.



అకాష్ ఇంటికి వెల్లి పరామర్శించిన చేవెళ్ల మున్సిపల్ 18వ వార్డు కౌన్సిలర్ మంగళి కళ్యాణి యాదగిరి

**రోడ్డు ప్రమాదంలో గాయపడిన**

## ఆకాష్‌ను అన్ని విధాలుగా ఆదుకుంటాం

**-చేవెళ్ల మున్సిపల్ 18వ వార్డు కౌన్సిలర్ మంగళి కళ్యాణి యాదగిరి**

**చేవెళ్ల, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో గాయపడిన అకాష్‌ను అన్ని విధాలుగా ఆదుకుంటామని చేవెళ్ల మున్సిపల్ 18వ వార్డు కౌన్సిలర్ మంగళి కళ్యాణి యాదగిరి అన్నారు.బుధవారం చేవెళ్లలోని అకాష్ నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా చేవెళ్ల మున్సిపల్ 18వ వార్డు కౌన్సిలర్ మంగళి కళ్యాణి యాదగిరి మాట్లాడుతూ ఆకాష్‌కు వైద్య సేవలకు అయ్యే ఖర్చులను భరిస్తామని, మెరుగైన వైద్యం అందించేందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు.ఎవరూ భయపడ వద్దని అకాష్‌కు అన్ని విధాలుగా అండగా ఉంటామని చేవెళ్ల మున్సిపల్ 18వ వార్డు కౌన్సిలర్ మంగళి కళ్యాణి యాదగిరి బరోసానిచ్చారు.

## గ్రామస్తుల సహకారంతో పాఠశాలకు టివి అందజేత



టివి అందిస్తున్న గ్రామస్తులు ఉపాధ్యాయులు

**దోమ,ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** మండల పరిధిలోని దాదాపూర్ పాఠశాలలో ఉపాధ్యాయులు గ్రామస్తుల సహకారంతో బుధవారం నాడు 65 ఇంచుల స్మార్ట్ టీవీని అందజేశారు .గ్రామములో చదివేవిద్యార్థులు ఉత్తమ విద్యార్థులుగా ఎదగాలని గ్రామస్తులు ఉపాధ్యాయులు కోరుతున్నారు.ఈ సందర్బముగ మండల విద్యాదికారి వెంకట్ మాట్లాడుతూ నేటి కాలంలో టెక్నాలజి అనేది ప్రతి ఒక్కరూ ఉపయోగించాలని ప్రభుత్వ పాఠశాలలో కూడా డిజిటల్ తరగతుల బోధన జరుగుతున్నదని అన్నారు.ఏఐ విధానంలో విద్యార్థులకు పాఠాలను బోధించడము ద్వారా విద్యార్థులు త్వరగా నేర్చుకుంటారని మండలములోని అన్నిపాఠశాలలో ఏఐ తరగతులు నిర్వహించాలని కోరారు. పాఠశాల అభివృద్ధికి గ్రామస్తులు,ఉపాధ్యాయులుటివిని అందించడముపై అభినందించారు.ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులు ఉన్నందున చదువుకునేందుకుగ్రామస్తులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని అన్నారు.అనంతరం గుండాల్ పాఠశాలలోనిపదవ తరగతి విద్యార్థుల ఇంటర్నల్ మార్కులను పరిశీలించారు.ఈ కార్యక్రమములో గ్రామసర్పంచ్ క్రిష్ణవేణి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య, అమర్నాథ్, దిర్సంపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేశవులు ,ఉపాధ్యాయులు వెంకటయ్య,యాదగిరి,రాజేష్,సిఆర్‌పి రఘుసింగ్ పాల్గొన్నారు.



గాంధీనగర్‌లో కాలనీవాసులతో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మేన్

## కాలనీల్లో సమస్యల పరిష్కారానికి కృషి


**మున్సిపల్ చైర్మేన్ నందారం ప్రశాంత్**

**కొడంగల్,ఫిబ్రవరి 18,ప్రభాతవార్త:** మున్సిపల్‌పరిధిలోని కాలనీల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని మున్సిపల్ చైర్మేన్ నందారం ప్రశాంత్ అన్నారు.బుధవారం మున్సిపల్ పరిధిలోని 4వ వార్డు గాంధీనగర్ కాలనీలో పర్యటించి సమస్యలపై కాలనీవాసులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కాలనీల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రణాళికలు రూపొందించి దశల వారిగా వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు .ప్రధానంగా రోడ్లు,మురుగుకాల్వలు, తాగునీరు, విద్యుత్ దీపాలతో పాటు ఇతరాత్ర సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధన్యత కల్పిస్తామన్నారు ..గాంధీనగర్‌లో పాఠశాల నూతన భవన నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేసేలా సంభందిత కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఎవరికి ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ప్రతి వారం కాలనీల్లో పర్యటించి సమస్యలను గుర్తించి పరిష్కరించేలా తగు చర్యలు తీసుకుంటామన్నారు.రానున్న రోజుల్లో కొడంగల్ మున్సిపల్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తు రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే తన లక్ష్యన్నారు.ఈ సందర్బంగా కాలనీవాసులు సోమశేఖర్,దాము,దస్తప్ప,అశోక్,సాయిలు,రాము తదితరులున్నారు.

## పిచ్చి మొక్కలతో పొంచి ఉన్న ప్రమాదం

**- తొలగించిన గ్రామ సర్పంచ్ సులోచన శీను**

**కేశంపేట, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** కేశంపేట మండల పరిధిలోని లేమామిడి గ్రామం నుండి నిర్దా వెల్లి గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారికి ఇరువైపులా ఎపుగా పెరిగి ఉండడంతో అటుగా వెళుతున్న వాహనదారులు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు.ఈ విషయాన్ని గుర్తించిన లేమామిడి గ్రామసర్పంచ్ సులో చన శ్రీను, ఉపసర్పంచ్ ప్రమోద్ రెడ్డి,డోజర్ సహాయంతో రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు. దీంతో వాహన దారులకు ప్రయాణం సుగమనం అయింది.వాహనదారుల ఇబ్బం దులు తొలగిపోవడంతో గ్రామస్తులతోపాటు వాహనదారులు వర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు శేఖర్ రెడ్డి, బి రమేష్, ఎండిబాసిడ్,శ్రీకాంత్ రెడ్డి, శేఖర్,ఆంజనేయులు,రఘు, బైండ్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



రహదారిలో పిచ్చిమొక్కలను తీయిస్తున్న సర్పంచ్ సులోచన